అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయినపల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :112 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 13 - డిసెంబర్ - 2025

## ఇండిగో సంక్షోభం... రంగంలోకి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా



అంతర్గత లోపాల కారణంగా వందలాది విమానాలను రద్దు చేసిన ఇండిగో

సంస్థ కార్యకలాపాలపై దృష్టి సారించిన డీజీసీఏ

పోటీ నిబంధనలను ఉల్లంఘించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న సీసీఐ

అమరావతి : ఇండిగో సంక్షోభం నేపథ్యంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రంగంలోకి దిగింది. అంతర్గత లోపాల కారణంగా ఇండిగో వందలాది విమానాలను రద్దు చేయడంతో డీజీసీఏ దర్యాప్తు జరుపుతోంది.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత




ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత

ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పడిపోయినట్లు వెల్లడి

ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికం

### నేను కూడా సీఎం అవుతా...

## ఒక్కొక్కరి తోలు తీస్తా



- బీఆర్ఎస్ నేతలను గుంటనక్కలతో పోల్చిన కవిత
- అవినీతి చిట్టా విప్పుతానంటూ హెచ్చరిక
- తాను హరీశ్ ను విమర్శిస్తే బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని మండిపాటు

## సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు లేఖ

- తెలంగాణ రైజింగ్ విజన్ అద్భుతమన్న డాక్టర్ నోరి
- లక్షల కోట్ల పెట్టుబడులు రావడం చారిత్రాత్మక విజయమని ప్రశంస
- రేవంత్ పాలన, స్థిరత్వంపై విశ్వాసానికి ఇది నిదర్శనమని వ్యాఖ్య



హైదరాబాద్ : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025ను విజయవంతంగా నిర్వహించడంపై ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. ఈ సమ్మిట్ చారిత్రాత్మక విజయమని పేర్కొంటూ ఆయన ముఖ్యమంత్రికి ఒక లేఖ రాశారు. డీప్‌టెక్, గ్రీన్‌ఎనర్జీ, లైఫ్ సైన్సెస్ వంటి కీలక రంగాల్లో భారీగా పెట్టుబడులు రావడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు రావడం సీఎం రేవంత్ పాలన, రాష్ట్రంలో నెలకొన్న స్థిరత్వం, భవిష్యత్తుపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని డాక్టర్ నోరి తన లేఖలో కొనియాడారు. ఈ పెట్టుబడులు 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌కు అద్దం పడుతున్నాయని, ప్రపంచ వేదికపై తెలంగాణ సత్తా చాటడానికి మిగతా..2లో

### టాలీవుడ్‌కు మంత్రి

## కోమటిరెడ్డి హెచ్చరిక



- పేదలపై భారం మోపలేమన్న మంత్రి
- సామాన్య కుటుంబం సినిమాకు వెళ్లాలంటే ధరలు అందుబాటులో ఉండాలని వ్యాఖ్య

హైదరాబాద్ : తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## దేశంలోని కాలుష్యంపై ప్రత్యేక ప్లాన్ అవసరం- లేకుంటే ప్రమాదంలో కోట్లాది మంది



దేశ రాజధానితోపాటు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రం పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ ఆందోళన

ఢిల్లీ : దేశంలోని ప్రధాన నగరాలన్నీ విషపూరిత గాలితో కమ్ముకున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని, కోట్లాది మంది పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ సమస్య రాజకీయాలకతీతమైందని, ప్రభుత్వం మిగతా..2లో

### వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల మహిళల జట్టుకు

## పవన్ కల్యాణ్ ఘనసత్కారం

### ప్రపంచ కప్ గెలిచిన అంధుల జట్టుతో పవన్ భేటీ

- ★ ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చెక్ అందజేత
- ★ క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ
- ★ కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు



అమరావతి : ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు. విశ్వవిజేతలుగా మిగతా..2లో

## జన గణనకు రూ.11,718 కోట్లు కేటాయించిన కేంద్రం

- జన గణనకు నిధుల కేటాయిస్తూ కేంద్రమంత్రివర్గం ఆమోదం
- రూ.11,718 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గ నిర్ణయం




ఢిల్లీ : కేంద్ర కేబినెట్ 2027 జనాభా లెక్కల నిర్వహణ కోసం ?రూ.11,718 కోట్ల బడ్జెట్?ను ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్? శుక్రవారం తెలిపారు. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 2026-27ల్లో దేశవ్యాప్తంగా 2 దశల్లో జనగణన జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి 2021లోనే జనగణన జరగాల్సి ఉంది. కానీ ఆనాడు కొవిడ్-19 మహమ్మారి విజృంభించడంతో జనాభా లెక్కల సేకరణను వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తదుపరి జనగణన 2027లో జరుగుతుందని

### కుదుటపడిన 'ఇండిగో' సంక్షోభం

### శీతాకాలం పొగమంచుపై కేంద్రం ఫోకస్




శీతాకాల పొగమంచు వేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమీక్ష

అమరావతి : ఇండిగో సంక్షోభం వల్ల వేల సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇండిగో సంక్షోభం ఇప్పుడిప్పుడే కుదుటపడుతుండగా, పౌరవిమానయాన శాఖకు శీతాకాలం రూపంలో మరో సవాల్ ఎదురుకాబోతోంది. శీతాకాలంలో ఏర్పడే పొగమంచు ప్రభావం విమాన సర్వీసులపై తీవ్రంగా పడుతోంది. ఈ క్రమంలో పొగమంచు వల్ల ప్రయాణికులకు ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంపై కేంద్రం ఫోకస్ పెట్టింది. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి ఎయిర్?లైన్స్?తో పాటు డీజీసీఏ, ఏఏఐ, సీఐఎస్ఎఫ్ వంటి నిర్వహణ సంస్థలతో సమీక్ష నిర్వహించారు. మిగతా..2లో

## ఉప్పల్ స్టేడియంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్

మ్యాచ్‌కు ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడి

మ్యాచ్ కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు

టిక్కెట్లు ఉన్నవారు మాత్రమే మ్యాచ్‌కు రావాలని సూచన



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో రేపు రాత్రి 7 గంటలకు జరగనున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌లో గ్లోబల్ సాకర్ లెజెండ్ లియోనెల్ మెస్సీతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. 'మెస్సీ గోట్ ఇండియా' టూర్‌లో భాగంగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌ల కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడించారు. టిక్కెట్లు కలిగిన వారు మాత్రమే మ్యాచ్‌కు హాజరుకావాలని సూచించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో 34 చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మెస్సీ రేపు సాయంత్రం 4 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటాడు. అక్కడి నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో సందడి చేయనున్నాడు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, అక్కడి నుంచి ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలను ఖరారు చేశారు. రేపు రాత్రి మెస్సీ ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే బస చేయనున్నాడు.

## 8 వేలు కాదు, 25 వేల ఉద్యోగాలు...




- ★ సీఎం చంద్రబాబు ప్రతిపాదనకు ఒప్పుకున్న కాగ్నిజెంట్
- ★ విశాఖలో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- ★ సీఎం విజ్ఞప్తితో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని సీఈఓ ప్రకటన
- ★ విశాఖను టెక్నాలజీ కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న సీఎం
- ★ కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ కంపెనీల కార్యకలాపాలకు శ్రీకారం
- ★ కొత్త కంపెనీల రాకతో రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు

అమరావతి : పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన విశాఖపట్నం, ఇప్పుడు టెక్నాలజీ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో బలమైన ఐటీ పర్యావరణ వ్యవస్థను (ఎకో సిస్టం) నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థలు విశాఖకు

మొదటి పేజి తరువాయి

## విశాఖ నగరాలతో కాదు...
## ప్రపంచంతో పోటీ పడుతోంది

ఈ పెట్టుబడి ద్వారా తొలుత 8 వేల మందికి, భవిష్యత్తులో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇప్పటికే వెయ్యి మందితో తాత్కాలిక క్యాంపస్‌ను కూడా ప్రారంభించామని, ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, కాగ్నిజెంట్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మధ్య బలమైన భాగస్వామ్యానికి ఆరంభమని పేర్కొన్నారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి సారిస్తుందని, తద్వారా విశాఖ డిజిటల్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ఈ క్యాంపస్‌లోని ప్రతి సీటు కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, మన యువత కలలకు, భవిష్యత్తుకు వేదిక అని అన్నారు.

### యువతకు పిలుపు.. చంద్రబాబు, మోదీ స్ఫూర్తి

కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని 25 ఏళ్ల యువకుల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారి నుంచి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఆంధ్రప్రదేశ్, విశాఖ, తెలుగు ప్రజలు గర్వపడేలా చేద్దామని అన్నారు.

## వరల్డ్ కప్ గెలిచిన భారత అంధుల
## మహిళల జట్టుకు పవన్ కల్యాణ్ ఘనసత్కారం

నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్, ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయని పేర్కొంది. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. శుక్రవారం, శనివారం శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారి శ్రావణి తెలిపారు. రానున్న రోజుల్లో పొగమంచు పెరిగే అవకాశం ఉందని అన్నారు. శీతల గాలులు, పొగమంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఇండిగో సంక్షోభం... రంగంలోకి
## కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా

సంస్థ కార్యకలాపాలపై డీజీసీఏ దృష్టి సారించింది. ఇప్పుడు సీసీఐ కూడా రంగంలోకి దిగి, పోటీ నిబంధనలను ఇండిగో ఉల్లంఘించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దేశీయ పౌర విమానయాన రంగంలో ఇండిగో దాదాపు 65 శాతం వాటాను కలిగి ఉంది. ఈ సంస్థ డిసెంబర్ 2 నుంచి వందలాది విమానాలను రద్దు చేసింది. దీంతో కొన్ని వేల మంది తమ ప్రయాణాలు రద్దై ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై డీజీసీఏ దర్యాప్తు చేస్తోంది. పెద్ద ఎత్తున విమానాల రద్దుకు అతిపెద్ద మార్కెట్ వాటాను కలిగి ఉండటమే కారణమా అనే కోణంలో సీసీఐ అంతర్గతంగా పరిశీలిస్తోంది. దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని, సుమోటోగా అంశాన్ని సీసీఐ పరిశీలిస్తోందని సీనియర్ అధికారి పీటీఐకి వెల్లడించారు. విమానయాన రంగంలో ఆధిపత్య స్థానం, నిర్దిష్ట మార్గాల్లో ఆధిపత్యం, ఆధిపత్య దుర్వినియోగం వంటి అంశాలను సీసీఐ పరిశీలిస్తోందని సమాచారం. అత్యధిక మార్కెట్ వాటా కలిగి ఉండటం పోటీని ఉల్లంఘించినట్లు కాదు కానీ, ఆ ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేస్తే మాత్రం పోటీ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని సీసీఐ సంబంధిత అధికారి తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు చేసి, పోటీ నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సమగ్ర దర్యాప్తునకు ఆదేశించే అవకాశం ఉంటుంది.

## సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తూ
## డాక్టర్ నోరి దత్తాత్రేయుడు లేఖ

ఇది దోహదపడుతుందని వివరించారు. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. ఈ పెట్టుబడులు ప్రజారోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతగానో ఉపయోగపడతాయని, క్యాన్సర్ చికిత్సలో తెలంగాణ గ్లోబల్ లీడర్‌గా ఎదిగేందుకు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి ఒక స్టార్టప్‌గా, మానవ వనరుల అభివృద్ధికి ప్రపంచ కేంద్రంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి నిరూపించారని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అభినందించారు.

## నేను కూడా సీఎం అవుతా... ఒక్కొక్కరి తోలు తీస్తా

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నేతలపైనా, బీజేపీపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తే నేతల అవినీతి చిట్టా మొత్తం విప్పుతానని, గుంటనక్కల్లాంటి వారిని వదిలిపెట్టనని తీవ్రంగా హెచ్చరించారు. హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్‌తో కలిసి నేను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేస్తున్నానని అంటున్నారు. అలాంటి గుంటనక్కలకు చెబుతున్నా.. నాపై అనవసరంగా దాడి చేస్తే మీ చిట్టా మొత్తం విప్పుతా. ఇది జస్ట్ టాస్ మాత్రమే, అసలైన టెస్ట్ మ్యాచ్ ముందుంది" అని కవిత వ్యాఖ్యానించారు. తాను కూడా ఏదో ఒకరోజు ముఖ్యమంత్రిని అవుతానని, అప్పుడు 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ చేయిస్తానని స్పష్టం చేశారు. "ఆడపిల్ల కదా అని తేలిగ్గా తీసుకుంటున్నారేమో.. ఒక్కొక్కరి తోలు తీస్తా. 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపైనా విచారణ జరిపిస్తా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో పరిశ్రమల భూములను నివాస భూములుగా మార్చారని, ఉద్యమ సమయంలో చాలా మందిని బెదిరించి డబ్బులు వసూలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అవినీతిని ప్రశ్నించే... రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని అన్నారు. హరీశ్ రావుపై తాను ఆరోపణలు చేస్తే... బీజేపీ నేతలు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. తన భర్త ఫొటో చూపిస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

## టాలీవుడ్‌కు మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక



సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం'' అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. అంతకుముందు, నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ-2' సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. అయితే, ఈ తీర్పును సవాలు చేయగా, డివిజనల్ బెంచ్ నేడు సింగిల్ బెంచ్ ఉత్తర్వులను

# 8 వేలు కాదు, 25 వేల ఉద్యోగాలు...

మొదటి పేజి తరువాయి

తరలివస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ కీలక ప్రకటన చేశారు. తమ సంస్థ ద్వారా విశాఖలో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగ్నిజెంట్ సంస్థ మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో ఈ అత్యాధునిక క్యాంపస్‌ను నిర్మించనుంది. 2033 నాటికి మూడు దశల్లో నిర్మాణం పూర్తి కానుండగా, మొదటి దశను 2026 నాటికి అందుబాటులోకి తీసుకురానున్నారు. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ క్యాంపస్‌లో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి భవిష్యత్ సాంకేతికతలపై దృష్టి సారించనున్నారు.

### హైదరాబాద్ స్ఫూర్తితో విశాఖ అభివృద్ధి

ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, "మూడు దశాబ్దాల క్రితం హైదరాబాద్‌లో ఐటీకి పునాదులు వేశాం. ఆ విజన్ కారణంగానే నేడు ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు ఏఐ టెక్నాలజీలో కూడా ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ దిశగానే విశాఖను నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం" అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆ సంస్థలో 85 శాతం మంది ఉద్యోగులు




భారతీయులే కావడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో ఈ క్యాంపస్‌లో లక్ష మంది ఉద్యోగులు పనిచేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

### 25 వేల ఉద్యోగాలు... సీఎం చొరవతో కీలక ప్రకటన

ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం కాగ్నిజెంట్ తొలుత 8 వేల ఉద్యోగాలు కల్పించాల్సి ఉంది. అయితే శంకుస్థాపన కార్యక్రమానికి ముందు సీఈఓ రవికుమార్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన చంద్రబాబు, విశాఖ యువత కోసం ఉద్యోగాల సంఖ్యను 25 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కోరికను మన్నించిన రవికుమార్, 25 వేల ఉద్యోగాలు ఇస్తామని ఇవాళ వేదికపైనే ప్రకటించారు. విశాఖకు రావడం తన సొంతింటికి వచ్చినట్టుగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

### అభివృద్ధికి చిరునామా విశాఖ

విశాఖ నగరం అత్యుత్తమ కనెక్టివిటీ, నివాసయోగ్యమైన వాతావరణం కలిగి ఉందని సీఎం తెలిపారు. "భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైలు వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విశాఖను తీర్చిదిద్దుతాం. దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరం కూడా ఇదే. 2032 నాటికి విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం," అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఐటీ కంపెనీలకు ఎకరా భూమిని 99 పైసలకే కేటాయించడం ఒక గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు.

### ఒకే రోజు 9 సంస్థలకు శంకుస్థాపనలు

కాగ్నిజెంట్‌తో పాటు టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్, ఫ్లూయెంట్ గ్రిడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్ తదితర కార్యాలయాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సంస్థల ద్వారా రాష్ట్రానికి అదనంగా రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు లభించనున్నాయి. ఇప్పటికే నగరంలో 150కి పైగా టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయని, గూగుల్ కూడా త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కుదుటపడిన 'ఇండిగో' సంక్షోభం
# శీతాకాలం పొగమంచుపై కేంద్రం ఫోకస్

మొదటి పేజి తరువాయి

ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు విమానయాన, నిర్వహణ సంస్థలకు దిశా నిర్దేశం చేశారు. విమాన సర్వీసులపై పొగమంచు ప్రభావాన్ని తగ్గించేందుకు తగిన ఎస్‌ఓపీలను అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విమానయాన కార్యకలాపాలను సజావుగా నిర్వహించాలని, రియల్? టైమ్? డేటా మార్పిడి, వార్ రూమ్ యాక్టివేషన్, కాల్ కంప్లైంట్?? వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి రామ్మోహన్? తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా అసౌకర్యం కలిగితే స్పష్టమైన జవాబుదారీతనంతో వ్యవహరించాలని చెప్పారు.

ఇండిగో సంక్షోభం- రూ. 1,000 కోట్ల నష్టం!

ఇదిలా ఉండగా ఇండిగో సంక్షోభం వల్ల దిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు రూ. 1,000 కోట్ల నష్టం వాటిల్లిందని 'ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని తెలిపింది. గత 10 రోజుల్లో దిల్లీ మార్కెట్లలో జనసంచారం దాదాపు 25% తగ్గిందని వివరించింది. దిల్లీ విమానాశ్రయం నుంచి నిత్యం 1.5 లక్షల ప్యాసింజర్లు ప్రయాణిస్తుంటారని, అందులో సుమారు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని పేర్కొంది. మరోవైపు ఇండిగో విమానాల రద్దు సంక్షోభానికి సంబంధించి డీజీసీఏ ఇప్పటికే చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే ఇండిగో స్లాట్లలో కోత విధించింది. నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్లపై సస్పెన్షన్? వేటు? పడింది.

'విమానాల రద్దు ఎంతో బాధను కలిగించింది'

అంతకుముందు ఇండిగో సర్వీసుల అంతరాయంపై సంస్థ 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్' ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందించారు. ఇండిగో సంక్షోభం వల్ల చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ పరిశీలిస్తామని ఓ వీడియో ప్రకటనలో తెలిపారు. విమానాల రద్దు వల్ల వేలాది మంది ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లోనే చిక్కుకుపోయారని, ఇది తనకు ఎంతో బాధను కలిగించిందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీని కోసం మేనేజ్‌మెంట్‌తో కలిసి పనిచేసేందుకు, సమస్య మూలాలను గుర్తించేందుకు బయటి నుంచి సాంకేతిక నిపుణులను చేర్చుకోవాలని బోర్డు నిర్ణయించిందని మెహతా చెప్పారు.

# జన గణనకు రూ.11,718 కోట్లు కేటాయించిన కేంద్రం

మొదటి పేజి తరువాయి

కేంద్రం వెల్లడించింది. 2027 మార్చి 1ని రిఫరెన్స్ తేదీగా



నిర్ణయించింది. భారతదేశంలో 150 ఏళ్లకు పైగా జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది. అందుకు సంబంధించిన రికార్డులు అన్నీ మన వద్ద ఉన్నాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దానికి కొనసాగింపుగా 2027 జనగణన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మొత్తంగా చూసుకుంటే ఈ జనగణన భారత్?లో 16వది అవుతుంది. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత అయితే 8వది అవుతుంది. ఈ జనగణనలో దేశంలోని మొత్తం జనాభా, గృహాలు, సౌకర్యాలు, విద్య, ఆర్థిక కార్యకలాపాలు, వలసలు లాంటి అనేక అంశాల డేటాను సేకరించనున్నారు. వార్డు, గ్రామం, పట్టణం స్థాయిల్లో ఈ జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. 1948 జనాభా లెక్కల చట్టం, 1990 జనాభా లెక్కల నియమాల ఆధారంగా ఈ సెన్సెస్?-2027 జరగనుంది.

### 2 దశల్లో జనగణన

2025 జూన్? 16న విడుదల చేసిన గెజిట్ ప్రకారం, ఈ జనగణన మొత్తం 2 దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశ 2026 ఏప్రిల్?- సెప్టెంబర్? మధ్య జరుగుతుంది. ఆయా రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సౌలభ్యాన్ని అనుసరించి 30 రోజుల వ్యవధిలో ఇది నిర్వహించబడుతుంది. ఈ దశలో హౌస్ లిస్టింగ్?, హౌస్ సెన్సెస్? నిర్వహిస్తారు. రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది. ఈ దశలో జనాభా గణన చేస్తారు. అయితే లద్దాఖ్?, జమ్మూకశ్మీర్?, హిమాచల్?ప్రదేశ్?, ఉత్తరాఖండ్? లాంటి మంచు ప్రాంతాల్లో, అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి 2026 సెప్టెంబర్?లో జనాభా లెక్కల సేకరణ చేస్తారు.

### డిజిటల్? జనగణన

భారత్?లో మొదటిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో జన గణన చేయనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్? తెలిపారు. మొబైల్ అప్లికేషన్స్? (ఆండ్రాయిడ్?, ఐఓఎస్?) ద్వారా డేటాను సేకరించి, దానిని మేనేజ్?మెంట్? అండ్ మానిటరింగ్ సిస్టమ్? పోర్టల్? ద్వారా రియల్ టైమ్?లో పర్యవేక్షించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు స్వయంగా ఎన్యూమరేషన్ చేసుకోవడం కోసం, హౌస్?లిస్టింగ్ కోసం ప్రత్యేక టూల్స్? (హౌస్?లిస్టింగ్ బ్లాక్? క్రియేటర్? వెబ్? మ్యాప్? టూల్?)ను కూడా ప్రవేశపెడుతున్నట్లు ఆయన చెప్పారు.

### కుల గణన కూడా అందులోనే!

ఈ జనాభా లెక్కల సేకరణలో భాగంగానే కుల గణన కూడా చేయాలని గతంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్? కమిటీ నిర్ణయించింది. అందువల్ల ఈసారి కులాల డేటాను కూడా ఎలక్ట్రానిక్? పద్ధతిలో సేకరించనున్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇలా కుల గణన చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. భారత్?లో జనగణన అనేది చాలా పెద్ద విషయం. అందుకే దీనిలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఆఫీసర్లు, సూపర్?వైజర్లు, మాస్టర్? ట్రైనర్లు సహా లక్షల మంది ఫీల్డ్? ఫంక్షనరీలు పాల్గొంటారని ఓ అంచనా. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులే ఎక్కువ మంది ఉంటారు. వీరు తమ దైనందిన విద్యా బోధన కార్యకలాపాలు నిర్వహిస్తూనే, అదనంగా ఈ జనగణన కూడా చేయాల్సి ఉంటుంది. అయితే ఈ అదనపు పనికి వారికి గౌరవ వేతనం లభిస్తుంది. దేశంలో మొదటిసారిగా డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కల సేకరణ చేస్తున్నారు కాబట్టి, ఈ డిజిటల్ కార్యకలాపాల పర్యవేక్షణ, డేటా నిర్వహణ కోసం పెద్ద సంఖ్యలో సాంకేతిక సిబ్బందిని నియమించనున్నారు. కనుక వారికి తాత్కాలిక ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## దేశంలోని కాలుష్యంపై ప్రత్యేక ప్లాన్ అవసరం- లేకుంటే ప్రమాదంలో కోట్లాది మంది

మొదటి పేజి తరువాయి

- ప్రతిపక్షం కలిసి చర్చించి ఒక వ్యవస్థాత్మక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన లోక్‌సభలో పేర్కొన్నారు.

వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో!

రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన దేశంలోని చాలా పెద్ద నగరాలు ప్రాణాంతక గాలిముసుగులో జీవిస్తున్నాయి. కోట్లాది పిల్లలకు ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. వారి భవిష్యత్తు నాశనం అవుతోంది. వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. ఇది రాజకీయాల అంశం కాదు. అధికారపక్షం-ప్రతిపక్షం అందరూ ఏకాభిప్రాయం కాగలిగే విషయం ఇది" అని అన్నారు.

### పద్ధతిగల ప్రణాళికను తీసుకురావాలి!

దేశంలో పెరుగుతున్న కాలుష్యంపై చర్చ నిర్వహించి, ప్రతి మెట్రో నగరానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రధాని ముందుకు రావాలని రాహుల్ సూచించారు. "ఇదొక పెద్ద సమస్య. అందరూ కలిసి పనిచేసి, తగిన చర్యలు తీసుకునేలా పార్లమెంట్‌లో సవివర చర్చ నిర్వహించాలి. ఒకరినొకరు విమర్శించుకునే చర్చలు కాకుండా, దేశానికి ఉపయోగపడే చర్చ జరగాలి. వచ్చే ఐదేళ్లలో అయినా, పది సంవత్సరాల్లో అయినా, కాలుష్యాన్ని పూర్తిగా నిర్మూలించలేకపోయినా కనీసం సమస్య తగ్గించే దిశగా ప్రభుత్వం ఒక పద్ధతిగల ప్రణాళికను



తీసుకురావాలి" అని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని పిలుపు

దిల్లీ, ముంబయి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కాలుష్యం నిరంతరం పెరుగుతున్నందున, ఒక్కో నగరానికి విడి ప్రణాళిక అవసరమని చెప్పారు. ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని, ఇది జాతీయ ఆరోగ్య సంక్షోభమని రాహుల్ హెచ్చరించారు. ప్రభుత్వం%-ప్రతిపక్షం కలిసి ఒకే వేదికపై చర్చించి, ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

### చర్చకు సిద్ధమేనన్న కిరణ్ రిజిజు

రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు ప్రతిస్పందించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ప్రభుత్వం చర్చకు పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. "ప్రాధాన్యం గల అన్ని అంశాలపై చర్చించేందుకు మేం మొదటి రోజు నుంచే సిద్ధం. సభ్యులందరి సూచనలను వినడానికి, వాటిని తీసుకోవడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. నియమాలు, నిబంధనల ప్రకారం ఈ చర్చను ఎలా తీసుకెళ్లాలన్నదాన్ని పరిశీలిస్తాం" అని రిజిజు చెప్పారు.

రాహుల్?కు ప్రియాంక మద్దతు

వాయుకాలుష్యంపై పార్లమెంట్?లో విస్తృత చర్చ జరగాలని రాహుల్ గాంధీ చేసిన సూచనకు కాంగ్రెస్? ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ మద్దతు ఇచ్చారు. "రాహుల్ పిలుపును నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నేనేకాదు అందరూ దీనికి అంగీకరిస్తారని భావిస్తున్నాను. మనమందరం దీనిపై చర్చించి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ప్రభుత్వం కూడా చెప్పింది. ఏటా వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. మనం పార్లమెంట్?లో అన్ని ఇతర అంశాలను చర్చిస్తుంటాం. కనుక ఈ వాయు కాలుష్యం గురించి కూడా చర్చించాలి. ప్రభుత్వం మంచి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ముందుకు తీసుకెళ్తే అది చాలా బాగుంటుంది."

- ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ఎంపీ

దిగజారిన గాలి నాణ్యత

దిల్లీ-ఎన్సీఆర్‌తోపాటు పలు నగరాల్లో వాయు నాణ్యత సూచిక 300 దాటిపోవడంతో వెరీ పూర్ కేటగిరీలోకి చేరింది. పాఠశాలలు మూసివేత, బహిరంగ కార్యకలాపాల తగ్గింపు, ఆరోగ్య సమస్యల పెరుగుదల వంటి అంశాలు ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రత్యేకించి దిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర సమస్యగా మారి ఏటా శీతాకాలంలో సంక్షోభ స్థాయికి చేరుతోంది. పరిశ్రమల

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్.. దేశానికి మార్గదర్శకం!

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 విజయవంతమైంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగిన ఈ సదస్సు రాష్ట్ర అభివృద్ధికి చిహ్నంగా నిలిచింది. ముఖ్యమంత్రి నేతృత్వంలో విడుదలైన 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047' రాష్ట్రాభివృద్ధికి మాత్రమే కాకుండా దేశ ప్రగతికి కూడా తోడ్పడనుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ ఎదగడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో దూసుకుపోతోంది..

ఇండిగో సంక్షోభం.. ప్రపంచీకరణ, గుత్తాధిపత్యంపై మళ్లీ ప్రశ్నలు

విద్య, యువతకు ఉపాధి, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, ఉద్యోగులకు భరోసా ఇలా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర సుస్థిర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047తో వందేళ్లు పూర్తవుతాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 2047లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలంటే పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగం పట్ల సమగ్రమైన ప్రణాళికలు అవసరం.

నోటుకు ఓటు.. ప్రజాస్వామ్యానికి చేటు!

తెలంగాణ అభివృద్ధికి గొప్ప అడుగు..

ప్రస్తుత జీఎస్‌డీపీ రూ.16.41 లక్షల కోట్ల నుండి ట్రిలియన్ దిశగా, అక్కడి నుండి 3 ట్రిలియన్ దిశగా చేరు కునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగాల వారీగా పెట్టుబడులను లక్ష్యంగా నిర్దేశించుకుంది. విజన్ డాక్యుమెంట్‌లో ఈ రంగాలను ప్రభుత్వం సెక్టార్ల వారీగా విభజించింది. ఈ డాక్యుమెంట్‌ను 4 లక్షల మంది ప్రజల సూచనలు, ఐఎస్‌బీ నిపుణులు, నీతి అయోగ్ సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రణాళిక రూపొందింది. పారిశ్రామికాభివృద్ధికి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా మాన్యుఫ్యాక్చర్ హబ్‌లు, ఏరోస్పేస్, సెమికండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్ హబ్స్, లైఫ్ సైన్స్, రేడియల్ హైవేలు, విద్యుత్తు వాహనాల తయారీ అంటూ జిల్లాల వారీ సమతుల్య అభి వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు యువతకు ఉన్నతస్థాయి ఉద్యోగాల కోసం మానవ పెట్టుబడి, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ రూపొందించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్‌లో రూ.5,75,000 కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదరడం తెలంగాణ అభివృద్ధి దిశగా గొప్ప అడుగు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులను అందిస్తూ ప్రభుత్వం నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ఈ పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా మారింది. ఐటీ

## 14న టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలి

**అక్షర విజేత,మల్కాజ్గిరి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్కాజ్గిరి నేరేడుమెట్ లో జరగబోయే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) జిల్లా 3వ మహాసభలను ఈనెల 14వ తేదీన ఉదయం 10 గంటలకు మల్కాజ్గిరి నేరేడ్మెట్ లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ జి హరిప్రసాద్, కో కన్వీనర్ పి మల్లేష్ ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలో జర్నలిస్టుల ఇంటి స్థలాలు, హెల్త్ స్కీమ్, ప్రమాద బీమా, అక్రిడేషన్ కార్డులు తదితర అం శాలపై చర్చిం చనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని, నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ మేడ్చల్ జిల్లా మహాసభకు టీడబ్ల్యూజెఎఫ్ అడహాక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పిల్లి రాంచందర్, టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ ఎస్ కె సలీమా, ప్రజా ప్రతినిధులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ హాజరై ఈ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

## వేడెక్కిన ప్రచారం బిజెపి అభ్యర్థి ఏపూరి స్వరూప అశోక్

7వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

గౌను గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి బీజేపీ అభ్యర్థి








**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామ పంచాయతీ 7 వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మహేశ్వరం గ్రామపంచాయతీ 7 వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి ఏపూరి స్వరూప అశోక్, తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ. కాలువలు, తాగునీటి సౌకర్యం. అండర్ డ్రైనేజీ . ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ఆదర్శవంతమైన వార్డుగ తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని తెలిపారు , గౌను గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే 7 వార్డు అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని ఏపూరి స్వరూప అశోక్ , అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తు పై వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు మణిపాల్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన లయన్స్ క్లబ్

పదవ తరగతి విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్' పుస్తకాల పంపిణీ..





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలో ని కమలానగర్ స్ఫూర్తి క్లబ్ నిర్మాత కీర్తిశేషులు మణిపాల్ రెడ్డి నాలుగో వర్ధంతి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాప్రల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్' పాఠ్యపుస్తకాలను మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు కలిసి అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కుషాయిగూడ జోన్ అదనపు డిప్యూటీ కమిషనర్ నల్లమోతు వెంకటరమణ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మణిపాల్ రెడ్డి నాకు అత్యంత సన్నిహిత మిత్రుడు. ఆయన ఎప్పుడూ సేవాభావంతో ఆలోచించేవారు. ప్రతి సారి కలిసినప్పుడు ప్రజల కోసం చేయాల్సిన సేవా కార్యక్రమాలపై చర్చించేవారు. అలాంటి మంచి మిత్రుడిని కోల్పోవడం బాధాకరం అన్నారు. కీర్తిశేషులు మణిపాల్ రెడ్డి స్ఫూర్తిగా లయన్స్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనోహర్, రాజీవ్, డీసీఎస్ రవి యాదవ్, డీసీటీ కిరణ్ కుమార్, ఆర్.సి. శ్రీధర్ గౌడ్, చీఫ్ కోఆర్డినేటర్ సంపత్ కాశపి రెడ్డి, జీఎస్టీ కన్నన్, ప్రెసిడెంట్ వెంకటకృష్ణారెడ్డి, సెక్రటరీ సుధాకర్ రెడ్డి, రూపా రెడ్డి, లక్ష్మీమూర్తి, శేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమాదేవి, వంజరి ప్రవీణ్, అచ్చయ్య, సాంబశివరావు, సంజీవరెడ్డి, రామాచారి, హరినాథ్, మధుసూదన్, కాశీనాథ్, రాజేంద్ర ప్రసాద్ రాజు, రాజేష్ చోడే, సురేందర్, పద్మావతి, శ్రీలత, విజయ్ కుమార్, గోవర్ధన్, రాము, రాజేష్, అరుణ్, ఉమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎత్రాజ్ పల్లి గ్రామం అభివృద్ధే లక్ష్యం









కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

పదవి కాంక్షతో రావట్లేదు ఊరి అభివృద్ధి కోసం వస్తున్నా

అధికారం చలాయించడానికి రావడం లేదు

మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నా

ఎత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మీనేపల్లి శివప్రసాద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎత్రాజ్ పల్లి గ్రామం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన వేడుకున్నారు. శుక్రవారం ఎత్రాజ్ పల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. నేను పదవి కోసం రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. అధికారం చెలాయించడానికి నేను రావడం లేదని మీ ఇంటి సేవకునిగా వస్తున్నానని ఆయన తెలిపారు. మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నానని ఆయన చెప్పారు. నన్ను గెలిపిస్తే సర్పంచును అవుతానని ఆయన వెల్లడించారు. కానీ ఎల్లప్పుడూ మీ మనిషిగానే మసులుకుంటానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళ్లు కష్టపడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నన్ను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తానని, అండర్ డ్రైనేజీ చేపడుతానని, పొలాలకు రైతులు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు. అర్హులకు నూతన రేషన్ కార్డులు అందిస్తానని, ఇందిరమ్మ ఇండ్లను, పెన్షన్లను ఇప్పిస్తానని అన్నారు. రాజకీయాలలో యువత ఉండాలనే సదుద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. నన్ను ఆశీర్వదించి సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు.

## మునుపు గ్రామాన్ని అభివృద్ధి చేసింది మనమే








ఇకమీదట అభివృద్ధి చేయబోయేది మనమే..

అభివృద్ధి చేయాలంటే కత్తెర గుర్తుకే ఓటెయ్యండి...

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!

**అక్షర విజేత,శివంపేట :** మునుపు గ్రామాన్ని అభివృద్ధి చేసింది మనమే ఇక మీదట అభివృద్ధి చేయబోయేది మనమే అభివృద్ధి చేయాలంటే కత్తెర గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేయండి. గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే వారికి ఓటు వేసి గెలిపించాలని శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఇంటింటా ప్రచార కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయమాటలు నమ్మి ఊరును ఆగం చేసుకోవద్దు . మీ ఓటుతో ఊరును బాగు చేసుకోవాలని అన్నారు. మాయమాటలు నమ్మి ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామాభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాజీపేట వెంకటేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, తాజామాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థి రాజి పేట వెంకటేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ బిరాస అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీనరసయ్య, శివంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాకు అనుగుణంగా మ్యాపింగ్ ప్రక్రియ ను జాగ్రత్తగా చెయ్యాలి-సుదర్శన్ రెడ్డి





**అక్షర విజేత మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాలెక్టరేట్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాలెక్టర్ కార్యాలయంలోఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను చాలా జాగ్రత్తగా చేయాలని ఎఆర్ఓ, ఈఆర్ఓలకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన ప్రధాన ఎన్నికల అధికారిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలోడిప్యూటి సిఈఓ హుస్సేన్, ఐటి సెక్షన్ అధికారి చిరంజీవులుతో కలిసి ప్రధాన ఎన్నికల అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మ్యాపింగ్ ప్రక్రియ 15 శాతం మాత్రమే అయిందని, చాలా వెనుకబడి ఉందని రెండువారాలలో 30 శాతం పూర్తి చేసి మెరుగుపరచాలన్నారు. ఎఈఆర్ఓలు పూర్తి బాధ్యత తీసుకొని బిఎల్ఓలకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బిఎల్ఓలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయడంతోపాటు ఫోటోలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ ప్రక్రియలో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని అదేవిధంగా ఈ ప్రక్రియను పకడ్బందిగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వెబ్సైట్లో సెర్చ్ ఆప్షన్ ద్వారా హౌస్ నంబర్, పేరు %డ% ఈ పి ఐ సి నంబర్ ద్వారా సెర్చ్ చేసే ఆప్షన్తో మ్యాపింగ్ కొంత సులువు అయిందన్నారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక నియోజకవర్గం నుండి ఈఆర్ఓలతో మ్యాపింగ్ ప్రక్రియ ఏవిధంగా జరుగుతుందని, ఇందులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవిధమైన సహాయ సలహాలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయము ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని అన్నారు.


## ఆవుసు పల్లి గ్రామ అభివృద్ధి ముఖ్యం



ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

నూతన గ్రామ సర్పంచ్ ఎన్నారం మహేష్ కుమార్ యాదవ్



ఫారం - XXIX



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఆవుసు పల్లి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆవుసు పల్లి గ్రామ నూతన ఏకగ్రీవ సర్పంచ్ ఎన్నారం మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆవుసు పల్లి గ్రామ నూతన సర్పంచ్ ఎన్నారం మహేష్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చూస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులు పూర్తి చేస్తానని అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తానని అన్నారు. గ్రామంలో వీధి దీపాల సమస్య లేకుండా చూస్తానని స్పష్టం చేశారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఆవుసు పల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లోఎస్ టి పి ప్లాంట్ ఏర్పాటు







### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### అమీన్పూర్ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లోఎస్ టి పి ప్లాంట్ ఏర్పాటు

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్పూర్ అక్షర విజేత :** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ప్రతిపాదించిన ఎస్టిపి ప్లాంటును ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ పరిధిలో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు కోసం నిర్దేశించిన స్థలాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వ్యయంతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నంబర్ పరిధిలోని 10 ఎకరాలలో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి గతంలో ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలిపారు. ఇదే సర్వే నెంబర్ లో 5 ఎకరాలు స్టేడియానికి, పది ఎకరాలు నవోదయ విద్యాలయానికి సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్ టి పి ప్లాంట్ ను స్టేడియానికి కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు చేశారని.. దీని మూలంగా స్థానిక కాలనీల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు తనకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. స్టేడియానికి కేటాయించిన స్థలంలో కాకుండా కాలనీలకు దూరంగా కేటాయించిన పది ఎకరాలలోనే ప్లాంట్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆయన ఆదేశించారు. నూతన టెక్నాలజీతో ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దుర్వాసన తలెత్తకుండా ప్లాంటు పనులు కొనసాగుతాయని తెలిపారు. తాము ఎప్పుడూ ప్రజల పక్షమేనని.. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, తహసీల్దార్ వెంకటేష్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఉపేందర్ రెడ్డి, గోపాల్, యూనుస్, రాములు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ప్రతిపాదించిన ఎస్టిపి ప్లాంటును ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ పరిధిలో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు కోసం నిర్దేశించిన స్థలాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వ్యయంతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నంబర్ పరిధిలోని 10 ఎకరాలలో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి గతంలో ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలిపారు. ఇదే సర్వే నెంబర్ లో 5 ఎకరాలు స్టేడియానికి, పది ఎకరాలు నవోదయ విద్యాలయానికి సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్ టి పి ప్లాంట్ ను స్టేడియానికి కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు చేశారని.. దీని మూలంగా స్థానిక కాలనీల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు తనకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. స్టేడియానికి కేటాయించిన స్థలంలో కాకుండా కాలనీలకు దూరంగా కేటాయించిన పది ఎకరాలలోనే ప్లాంట్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆయన ఆదేశించారు. నూతన టెక్నాలజీతో ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దుర్వాసన తలెత్తకుండా ప్లాంటు పనులు కొనసాగుతాయని తెలిపారు. తాము ఎప్పుడూ ప్రజల పక్షమేనని.. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, తహసీల్దార్ వెంకటేష్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఉపేందర్ రెడ్డి, గోపాల్, యూనుస్, రాములు, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న లేమూరు సర్పంచ్ అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి

### ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### బిజెపి సర్పంచి అభ్యర్థి తలసాని జగదీశ్వర్ రెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రం లేమూరు గ్రామంలో బిజెపి పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తలసాని జగదీశ్వర్ రెడ్డి అన్ని పార్టీలకన్నా ప్రచారంలో ముందు దూసుకుపోతున్నారు. కందుకూరు మండలం లేమూరు గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని లేమూరు గ్రామపంచాయతీ బిజెపి పార్టీ అభ్యర్థి తలసాని జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ. కాలువలు, తాగునీటి సౌకర్యం. సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. లేమూరు గ్రామపంచాయతీ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి మరింతగా జరుగుతుందని అధిక నిధులు తీసుకొచ్చే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానని తలసాని జగదీశ్వర్ రెడ్డి అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మీ అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ గుర్తుకు వేసి ఆశీర్వదించి గెలిపించాలని తలసాని జగదీశ్వర్ రెడ్డి కోరారు. అధికారంలో లేకున్నా గతంలో ప్రజాసేవలో ఎన్నో చేశానని ప్రజాసేవ లక్ష్యంగా పని చేస్తానని మంచిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపెడతానని జగదీశ్వర్ రెడ్డి అన్నారు.

# జిహెచ్ఎంసి లో నాగారం మున్సిపాలిటీకి తీవ్ర అన్యాయం

### నాగారం మున్సిపాలిటీ నీ రెండు డివిజన్లు గా ఏర్పాటు చేయాలి..

### బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ వినతి పత్రం..





**అక్షర విజేత,కీసర, నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ నీ రెండు డివిజన్లుగా విభజించాలని కోరుతూ, నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ నాగారం కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు గణపురం శ్యాంసుందర్ శర్మ మాట్లాడుతూ, విభజన ప్రక్రియ పూర్తిగా అసంబద్ధంగా, ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నాగారాన్ని ఒకే డివిజన్గా చేయడం చాలా దారుణమని మండిపడ్డారు. సుమారు 70,000 పైగా ఓట్లు ఉన్న నాగారం మున్సిపాలిటీని ఒకే డివిజన్గా చేయడం బాధాకరమైన నిర్ణయం అని పేర్కొన్నారు. అలాగే నాగారం మున్సిపాలిటీకి ఆనుకుని ఉన్న గ్రామాలు పూర్తిగా గ్రామీణ వాతావరణంలో ఉండగా, అక్కడ సరైన డ్రైనేజీ, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఏమాత్రం లేవని తెలిపారు. కావున నాగారం మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా విభజించి, రాంపల్లిని కేంద్రంగా తీసుకుని రాంపల్లి, కరీంగూడా, గోధుమకుంట, రాంపల్లి దాయారా, బోగారం గ్రామాలను కలుపుతూ ఒక డివిజన్గా చేస్తే పరిపాలన సౌలభ్యం కలుగుతుందని, ఆ గ్రామాల ప్రజలు రాంపల్లిని కేంద్రంగా చేసుకుని తమ కార్యకలాపాలు సులభంగా నిర్వహించగలరని తెలిపారు. ఈ ప్రాంతాన్ని రాంపల్లి డివిజన్గా నామకరణం చేయాలని, త్రేతాయుగంలో శ్రీరాములవారు ఈ ప్రాంతం మీదుగా కీసర గుట్టకు ప్రయాణించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయని, అందుకే రాంపల్లి అనే పేరు చారిత్రకంగా కూడా ఎంతో ప్రముఖమైందని పేర్కొన్నారు. ఈ చారిత్రక పేరును కొనసాగించేందుకు కొత్త డివిజన్ను రాంపల్లి డివిజన్గా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అందువల్ల ప్రభుత్వం ఈ ప్రతిపాదనను స్వీకరించి నాగారాన్ని రెండు డివిజన్లుగా చేస్తే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మునిగంటి సురేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధవరం లక్ష్మి, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రామారం బాలేష్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుధవరం వేణుగోపాల్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కర్రా వెంకటేశ్వర్, కార్యవర్గ సభ్యులు తడిసినా సూర్యశేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్,ఏనుగు మహేందర్ రెడ్డి మామిళ్ళ శ్రీకాంత్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని గ్రామ అభివృద్ధిని సాధించండి



పచారంలో పాల్గొన్న కోరం కనకయ్య, రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి ,మల్లి బాబు యాదవ్





**అక్షర విజేత కామేపల్లి:-** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల ను గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని, ప్రచారంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, షేక్ ఫతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో రెండో దశ పోలింగ్ కు శుక్రవారం నాడు సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచార పర్వం ముగియనుండడంతో నాయకులు చివరిగా ఆయా ప్రాంతాలలో సుడిగాలి పర్యటన జరిపి ప్రచారం నిర్వహించారు. కామేపల్లి మండలంలో పండితాపురం నెమలిపురి మరియు మండలంలోని ఇతర గ్రామాలలో నాయకులు పర్యటించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి జరగాలంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని, అధికార పార్టీ అయి ఉంటే నిధులు ఆ గ్రామాలకు మామూలుగా వచ్చే నిధులు కంటే ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, వాటి ద్వారా పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు సాగునీరు లాంటి గ్రామ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ధరావత్ అనురాధ, మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, బానోతు నరసింహ నాయక్, ధనియాకుల మాధవరావు, షేక్ రబ్బానీ పాషా కొమ్మినేని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి రాంబాబు దమ్మాలపాటి సత్యం, ఇమ్మడి రామనాథం మేకల మల్లికార్జునరావు, దొడ్డ వేణు ఉప్పుగండ్ల వీరభద్రం, దండగల దేవేంద్ర జక్కంపూడి వెంకటేశ్వర్లు, బోడ శ్రీను బోడ శంకర్, మేకల లక్ష్మీనారాయణ, ధరావత్ లాలు దొడ్డ పరమేష్, భూక్య అరుణ, మొగిలి శ్రీను బండి ఉపేందర్, బానోతు రామచంద్రు చల్ల మల్లయ్య, గుగులోతు బావ్ సింగ్, చల్ల స్వాతి, దిండిగల శబరి నాథ్, తీరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, జన్నారపు లింగయ్య, బానోతు స్వర్ణకుమారి, మరియు తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# కుటుంబ కలహం హత్యకు దారి...

# మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు...

**అమీన్ పూర్ అక్షర విజేత :** అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడ మంజీరా కాలనీలో నివాసం ఉంటున్నా చంద్రయ్య కుటుంబం, మూడు నెలలు గడుస్తున్న అమ్మ వాళ్ళ ఇంట్లోనే ఉంటావా అని గొడవకు దిగిన అల్లుడు కడమంచి రామకృష్ణ ,నిన్న రాత్రి మామ చంద్రయ్యతో ఘర్షణ పెట్టుకొని నీ అంతు చూస్తా అని మాటల తగాదా తీవ్రమవడంతో అగ్రహానికి లోనైనా అల్లుడు ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి అతి కిరాతకంగా విచక్షణ రైతంగ దాడి చేయడంతో రక్త గాయాలతో ఉన్న చంద్రాయను వెంటనే హాస్పిటల్ తరలియడంతో మృతుడు చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని తెలిపారు. మృతుని కూతురు కడమంచి లక్ష్మి ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని, సిఐ నరేష్ తెలిపారు.

# పాలకుడిగా కాకుండా మీ సేవకుడిగా పనిచేస్తా

### ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయండి

### పదవి కోసం రాలేదు మన ఊరి ప్రగతి కోసం వస్తున్న

### నా బలం బలగం మీ ప్రేమాభిమానాలు

### బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాథోడ్ రాందాస్ నాయక్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పాలకుడిగా కాకుండా మీ ఇంటి సేవకుడిగా పనిచేస్తానని బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాథోడ్ రాందాస్ నాయక్ అన్నారు. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోగల బురాన్ పల్లి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పదవి కోసం రాలేదు మన ఊరి ప్రగతి కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. నా బలం బలగం మీ నమ్మకమే నా లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. గెలిస్తే సర్పంచ్ అవుతాను కానీ ఎప్పటికీ మీ మనిషిగానే మసులుకుంటానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బురాన్ పల్లి గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులన్నింటినీ ప్రణాళిక బద్ధంగా రూపొందించుకొని అభివృద్ధి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆశయాలను నెరవేర్చడానికి నా శ్వాసక్తుల కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండలం పరిధిలో ని ఉప్పల్ హెచ్ ఎం డి ఏ బాగాయత్ లో కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మరియు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి వచ్చిన పరమేశ్వర్ రెడ్డి కీ అర్చకులు ,దేవాలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం లో నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో పూజల ప్రభాకర్ ,ఈగ సంతోష్ ముదిరాజ్,నిధానకవి సుధాకర్ ,షమీర్పేట్ వినోద్ రెడ్డి, కాంచమీది శివయ్య ముదిరాజ్,తెల్కల మోహన్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి,షమీర్పేట్ రాకేష్ రెడ్డి ,మంద మురళీకృష్ణ రెడ్డి,ఉపేందర్ రాజు,రెడ్డిగారి సంజీవ్ రెడ్డి,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,ఎల్లూరి నర్సింహ రెడ్డి,లెక్కల అంజి రెడ్డి,దేవి రెడ్డి,బొమ్మ రత్నం,భీమ్ సేన్,ఉపేందర్ యాదవ్,తుమళ్ల రాజేందర్ రెడ్డి,అలుగులు అనిల్ కుమార్,గరిదాస్ వెంకటేష్,సీసాల గణేష్,ప్రమోద,నాగూర్ భాషా,పీరంభి,మమత,రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

# బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎంబడి రమేష్

### మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై ఓటు వేసి ఉంచండి





**అక్షర విజేత మహేశ్వరం :** పులిమామిడి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని పులి మామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి రమేష్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం లోని పులి మామిడి గ్రామ సర్పంచ్ బరిలో బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా ఎంబడి రమేష్ ను గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలు మహిళాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంబడి రమేష్ మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అలాగే ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పోటీలో నిలిచానని తెలిపారు. మీ ఇంటి మనిషిగా వస్తున్నానని,మీ కష్ట సుఖాలలో పాలు పంచు కుంటానని,మీ సమస్యలే నా కుటుంబ సమస్యగా భావిస్తానని, ఫుల్ మామిడి గ్రామ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యమని అందుకే నాకు ఈ ఒకసారి ఛాన్స్ ఇచ్చి గెలిపించాలని కోరారు. పులి మామిడి గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలు లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని గ్రామ సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తూ మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ మీ సమస్యలనే నా సమస్యలకు భావించి పరిష్కారం చేస్తానని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం

బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలి

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తాం

అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉంటా

బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముడావత్ లక్ష్మణ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తానని బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముడావత్ లక్ష్మణ్ అన్నారు. గ్రామ ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన మానవతా దృక్పథంతో ఆలోచించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. శుక్రవారం బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముడావత్ లక్ష్మణ్ గడపగడపకు తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణం, సైడ్ డ్రైనేజీలు, వీధి లైట్లు, తాగునీరు వంటి వసతులు కల్పిస్తానని స్పష్టం చేశారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లను వేయిస్తానని స్పష్టం చేశారు.అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారిలో ఒకరిగా మసులుకుంటానని చెప్పారు.


## జిహెచ్ఎంసి విభజనపై స్పష్టత లేక అయోమయం: ఎమ్మెల్యే వివేకానంద్ ఆగ్రహం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద శుక్రవారం పెట్బషీరాబాద్ క్యాంప్ ఆఫీస్‌లో జిహెచ్ఎంసి పరిధిలోని 8 వార్డులు మరియు 3 మున్సిపాలిటీల విభజన సమస్యలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.సమావేశంలో ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జిహెచ్ఎంసి పరిధిలోని 8 డివిజన్లు మరియు దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల డివిజన్ల విభజన ప్రక్రియను సమీక్షించారు. ప్రజల అభ్యంతరాలను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ ఇచ్చినా, జిహెచ్ఎంసి అవసరమైన వివరాలు ప్రజలకు అందించకపోవడం వల్ల పెద్ద ఎత్తున అయోమయం ఏర్పడిందని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే వివేకానంద్ సమావేశంలో క్రింది ప్రధాన అంశాలను ప్రస్తావించారు: డివిజన్ల విభజన ప్రక్రియ సక్రమంగా, విధివిధానాలకు అనుగుణంగా జరగలేదు.పునర్విభజనకు అవసరమైన తాజా డివిజన్ మ్యాప్‌లు ఇప్పటికీ జిహెచ్ఎంసి అందించలేదు. ప్రతి డివిజన్ పరిధిని గుర్తించేందుకు అవసరమైన ఇంటి నంబర్ల వివరాలు ప్రకటించలేదు.జనాభా లెక్కల ప్రకారం ఎన్యూమరేషన్ బ్లాక్‌ల వివరాలు వెల్లడించలేదు.పోలింగ్ బూత్‌ల జాబితా కూడా ప్రకటించలేదు. కాలనీ పేర్లు స్పష్టంగా లేకపోవడం వల్ల ప్రజలు తమ డివిజన్ సరిహద్దులను గుర్తించలేకపోతున్నారు. ఈ ముఖ్యమైన వివరాల లేమితో జిహెచ్ఎంసి నిర్ణయించిన గడువు లోపల ప్రజలు ఎలా అభ్యంతరాలు సమర్పించగలరో ఎమ్మెల్యే వివేకానంద్ ప్రశ్నించారు.నియోజకవర్గ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా జిహెచ్ఎంసి వెంటనే:డివిజన్ మ్యాప్‌లు, కాలనీ జాబితాలు, ఇంటి నంబర్ వివరాలు,పోలింగ్ బూత్ సమాచారం,ఎన్యూమరేషన్ బ్లాక్ డేటా, అన్నివాటినీ పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు కూడా ఈ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సంబంధిత జిహెచ్ఎంసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.

## సర్పంచులు గెలిచే వరకు సైనికుల్లా పని చేయాలి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

మూడో విడతలోనూ ఫస్ట్ విడత రిజల్ట్స్ రిపీట్ చేయాలి కేఎల్ఆర్





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం, కందుకూరు మండల నాయకులకు పలు సూచనలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని.సీఎం రేవంత్ రెడ్డి, పాలన, సంక్షేమానికి గ్రామీణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.సర్పంచ్, వార్డు సభ్యుల తొలివిడత ఎన్నికల్లో తిరుగులేని మేజార్టీ, తీర్పు ఇచ్చారని చెప్పారు. మూడో విడతలో జరిగే మహేశ్వరం, కందుకూరు మండలాల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని తెలిపారు.కార్యకర్తల్లా పని చేయండి: కేఎల్ఆర్ ,సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం ఇన్చార్జులు, కో-ఆర్డినేటర్లు, గ్రామ, మండల, బూత్ స్థాయి నాయకులు అహర్నిశలు పని చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 17 తేదీ వరకు సైనికుల్లా పని చేయాలని ప్రతీ కార్యకర్త, నాయకులకు, మండల, జిల్లా నాయకులకు కేఎల్ఆర్, తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండల నాయకులు, ఇన్చార్జులు, అన్ని విభాగ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన రఘునాధపాలెంమండల సర్పంచులకు శుభాకాంక్షలు



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**అక్షర విజేత ఖమ్మం:-** తుమ్మల క్యాంపు కార్యాలయం నందు నూతనంగా ఎన్నికైన రఘునాథపాలెం మండలం గ్రామ పంచాయతీ సర్పంచుల సమావేశం నిర్వహించబడినది ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువా కప్పి అభినందన పత్రం అందజేసిన మరియు ఆ గ్రామాలకు నియమించబడిన ఇన్చార్జిని కూడా శాలువా కప్పి సత్కరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ**

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమే పంచాయితీ



ఎన్నికల ఫలితాలుగ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు

**నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ లకు శుభాకాంక్షలు**

కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా నిలబడి పార్టీని గెలిపించారు హామీలు అమలు చేసే బాధ్యత నాదిగ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే క్రియాశీల పాత్ర రాజకీయాల్లో ఓపిక సహనం ఉండాలి ఓటు వేయమని అడగలేదు ప్రజా పాలన చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు గ్రామాల్లో వివాదాలు లేకుండా ప్రజలందరూ మెచ్చేలా సర్పంచ్ లు పనిచేయాలి సర్పంచ్ అభ్యర్థుల గెలుపులో





నిలిచిన పార్టీ ఇన్ ఛార్జ్ లకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల.

## సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయండి

సన్నాహక సమావేశంలో

జిల్లా విద్యాశాఖ అధికారి

చైతన్య జైని పిలుపు

**అక్షర విజేత ఖమ్మం:-** ఈనెల 20 మరియు 21 తేదీలలో ఎస్ ఎఫ్ ఎస్ హైస్కూల్ బల్లేపల్లి నందు జరిగేటువంటి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ కోసం ఏర్పాటు చేసిన కమిటీ కన్వీనర్ల మరియు సభ్యుల సన్నాహక సమావేశం సైన్స్ మ్యూజియంలోని సెమినార్ హాల్లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు అన్ని మేనేజ్మెంట్ల ప్రధానోపాధ్యాయులు మరియు సైన్స్ టీచర్లు బాగా కృషిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

**అదేవిధంగాకమిటీ కన్వీనర్లు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ**

ప్రతి కమిటీ సభ్యులు ఇది తమ సొంత కార్యక్రమంలా భావించి పాల్గొనాలని ప్రతి కమిటీ కన్వీనర్ మరియు సభ్యులు వారి వారి విధులు బాధ్యతలు తెలుసుకొని మసులుతూ జాగ్రత్తగా ఉండాలని మొత్తం మీద ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా విద్యార్థులకు ఒక శాస్త్రీయ ఆలోచన దృక్పథం పెంపొందించ చేయడంలో సైన్స్ ఫెయిర్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని కోరారు. సైన్సు ఎగ్జిబిట్ల పంపడం కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ గూగుల్ ఫారం ని పంపడం జరిగిందని ఈ రిజిస్ట్రేషన్ ఫారం లింకుని 18వ తేదీ రాత్రి వరకు పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా ఎలాంటి ఆఫ్లైన్ ఎంట్రీలు మరియు స్పాట్ ఎంట్రీలు ఉండవని గుర్తు చేశారు.

**ఈ సమావేశంలో కోఆర్డినేటర్ రామకృష్ణ.**

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి,



సీఎంవో ప్రవీణ్ కుమార్, జి సి డి ఓ రూబి డీసీబీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, సైన్స్ ఫెయిర్ కార్యనిర్వాహక సభ్యులు శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారులు శైలజాలక్ష్మి శ్రీనివాసరావు రాములు వెంకటేశ్వర్లు వీరస్వామి మురళీ మనోహర్ రావు మరియు ప్రధానోపాధ్యాయుల సంఘం బాధ్యులు, వివిధ యూనియన్ల రాష్ట్ర , జిల్లా కమిటీ బాధ్యులు మరియు, సబ్జెక్టు ఫోరంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కమిటీ కన్వీనర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎత్రాజ్ పల్లి గ్రామం అభివృద్ధే లక్ష్యం





కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

పదవి కాంక్షతో రావట్లేదు ఊరి అభివృద్ధి కోసం వస్తున్నా

అధికారం చలాయించడానికి రావడం లేదు

మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నా

ఎత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మీనేపల్లి శివప్రసాద్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎత్రాజ్ పల్లి గ్రామం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన వేడుకున్నారు. శుక్రవారం ఎత్రాజ్ పల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. నేను పదవి కోసం రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. అధికారం చెలాయించడానికి నేను రావడం లేదని మీ ఇంటి సేవకునిగా వస్తున్నానని ఆయన తెలిపారు. మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నానని ఆయన చెప్పారు. నన్ను గెలిపిస్తే సర్పంచును అవుతానని ఆయన వెల్లడించారు. కానీ ఎల్లప్పుడూ మీ మనిషిగానే మసులుకుంటానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని గ్రామాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు రాత్రింబగళ్లు కష్టపడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నన్ను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తానని, అండర్ డ్రైనేజీ చేపడుతానని, పొలాలకు రైతులు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు. అర్హులకు నూతన రేషన్ కార్డులు అందిస్తానని, ఇందిరమ్మ ఇండ్లను, పెన్షన్లను ఇప్పిస్తానని అన్నారు. రాజకీయాలలో యువత ఉండాలనే సదుద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. నన్ను ఆశీర్వదించి సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు.14న జరిగే ఎన్నికల్లో ఎత్రాజ్ పల్లి గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మీనే పల్లి శివప్రసాద్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్, కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కత్తెర గుర్తుకు ఓటు వేసి మీనేపల్లి శివప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల. శ్రీనివాస్ ముదిరాజ్ ని కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా వారిని సాధారంగా ఆహ్వానించి ధన్యవాదములు తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో బీసీ అభ్యర్థిలను గెలిపించండి

సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు



**అక్షర విజేత,దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో బీసీ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ తీర్మానంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి జనరల్ స్థానాలలో బిసి సర్పంచ్,వార్డ్ మెంబర్ అభ్యర్థులను రాజకీయ పార్టీలకు అతీత%శీ%గా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.మాకు ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సోదరులు కూడా మద్దతు పలకాలని కోరారు స్థానిక సంస్థల్లో గెలుపే ధ్యే యంగా గ్రామాల్లో ఉన్నటువంటి బీసీ వర్గాలు మేధావులు,కళాకారులు, విద్యావంతులు అందరూ ఐక్యతతో పనిచేసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు.మన బలం, ఐక్యత చూపి అత్యధిక స్థానాలు గెలుపు దిశగా మన ఐక్యత చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చొల్లేటి భాస్కరాచారి,రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత,పెరికేటి శ్రీనివాస్ చారి, భీమగోని శివ గౌడ్, రెడ్డి యాదయ్య, జక్కల ఆంజనేయులు, బొమ్మిడి వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారపర్వం.. తదుపరి ఎన్నికలకు ఏర్పాట్లు షురూ






**అక్షరవిజేత,రాయికోడ్:** ఈనెల 14వ తేదీ ఆదివారం జరగనున్న రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం,జిల్లా అధికారుల ఆదేశానుసారం శుక్రవారం సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలవుతుందని అభ్యర్థులు,అనుచరులు,మద్దతుదారులు ఎవ్వరుకుడా ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు,శబ్ద ప్రచారం, ఎలక్ట్రానిక్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించకూడని అలాగే పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల ఎన్నికల అధికారులు తెలిపారు,అలాగే ఎన్నికలు ముగిసేవరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎల్లప్పుడూ గస్తీని నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నామని, పోలింగ్ కేంద్రాల వద్ద గట్టిబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చైతన్య కిరణ్ తెలిపారు.

# అన్నారం గ్రామంలో ప్రజాస్వామ్యానికి కొత్త చరిత్ర-337 మెజారిటీతో సర్పంచ్‌గా ఘన విజయం

**అక్షర విజేత మెదక్ :** పాపన్నపేట మండలం అన్నారం గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారంఈ మూడు ఆశయాలను అస్త్రాలుగా చేసుకుని ప్రజల ముందుకి వచ్చిన సర్పంచ్ అభ్యర్థి గంట రాణి అన్నారం సర్పంచ్ ఎన్నికల్లో 337 ఓట్ల భారీ మెజారిటీతో చరిత్ర సృష్టించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన రోజు నుంచే గ్రామం మొత్తం ప్రజాస్వామ్య ఉత్సాహంతో మార్మోగింది. ఓటర్లలో కనిపించిన చైతన్యం, ప్రజలలో కనిపించిన మార్పు అభివృద్ధిపై ఉన్న నమ్మకంఇవన్నీ ఈ విజయాన్ని సాధారణ ఎన్నికల విజయం కాకుండా ప్రజల తీర్పుతో వచ్చిన అభివృద్ధి ఉద్యమంగా నిలిపాయి. ఎన్నికల ప్రచారం మొదలైన రోజునుంచే మారుమూల వీధుల నుంచి గ్రామం మధ్యవరకూ ప్రజల దృష్టిలో నిలిచేలా అభ్యర్థి తన విధానాలను స్పష్టంగా వివరించారు. ప్రతి ఇంటికి నీరు, ప్రతి వీధికి వెలుగు, ప్రతి బిడ్డకు విద్య, ప్రతి రైతుకు రక్షణ అనే నినాదంతో ప్రజల గుండెల్లో చోటు సంపాదించారు. ముఖ్యంగా నీటి సమస్య పరిష్కారం బోర్లు, ప్రమాదకర రోడ్ల మరమ్మత్తు, మంచి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రత యువత కోసం ప్రత్యేక అభివృద్ధి కేంద్రం, విద్యార్థుల కోసం అధ్యయన కేంద్రం, మహిళా సంఘాల కోసం ప్రత్యేక అభివృద్ధి నిధి వంటి పథకాలను వివరించడం ప్రజల్లో భారీ ఆకర్షణ కలిగించింది. ఎన్నికల ప్రచారంలో మొదటి రోజు నుంచే అభ్యర్థి ఒక్క ఇల్లును కూడా వదలకుండా ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. మహిళలు నీళ్లు తెచ్చుకునే చోట, ఆటలు ఆడుతున్న యువత దగ్గర, వృద్ధులు కూర్చునే చెట్టు నీడలోప్రజలు ఉన్న ప్రతిచోటా చేరి వారి సమస్యలు విని, వాటికి దీర్ఘకాలిక పరిష్కారాలు చూపే మార్గాలను వివరించారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన తాగునీటి సమస్య ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద కష్టాలలో ఒకటి. బోర్లు ఎండిపోవడం, పాత పైపులైన్లు లీక్ అవడం, వేసవికాలంలో నీటి కొరత తీవ్రమవడం వంటి అంశాలను గత నాయకులు పట్టించుకోకపోవడం వల్ల సమస్యలు మరింత పెరిగిపోయాయి. ఈ పరిస్థితులను మార్చాలని అభ్యర్థి ఇచ్చిన హామీ "నీటి కోసం ఎవరు ఇబ్బంది పడకుండా గ్రామానికి శాశ్వత తాగునీటి తెస్తాం అనే మాట ప్రజల్లో నమ్మకం కలిగించింది. గ్రామ అభివృద్ధిలో అత్యంత కీలకమైన సమస్యలను నమోదు చేసుకునే డిజిటల్ సిస్టమ్, ప్రతి సమస్య పరిష్కారానికి సమయం కేటాయింపు, గ్రామంలో పారదర్శక పాలన కొనసాగేందుకు తీసుకునే చర్యలు ప్రజలలో విశ్వాసాన్ని పెంచాయి. ప్రచారం సమయంలో ఇప్పటికే కొన్ని సమస్యలను నమోదు చేసి వాటిని అధికారులకు చేరవేయడం ప్రజలను ఆకట్టుకుంది. గ్రామ రోడ్ల సమస్య కూడా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న అంశమే. సిసి రోడ్లు గుంతలతో నిండిపోవడం, రోజువారీకాలాన్ని కష్టంగా మారుస్తున్నాయి. అభ్యర్థి ఈ సమస్యను గుర్తించి "మొదటి ఏడాదిలోనే ప్రధాన రోడ్లను పూర్తిగా రిపేర్ చేసి, గ్రామంలో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం" అని ప్రకటించారు. ఈ హామీ యువతతో పాటు రైతుల్లోనూ విశ్వాసం పెంచింది. ఎన్నికల రోజు ఉదయం నుంచే గ్రామంలో వాతావరణం పండుగలా మారింది. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో ఓటు వేయడానికి ముందుకొచ్చారు. పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 7 గంటలకు ఏర్పడిన లైన్లు మధ్యాహ్నం 12 గంటల వరకు తగ్గకుండా కొనసాగాయి. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా గ్రామ భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని నిరూపించారు. ఎన్నికల అధికారులు కూడా ఎటువంటి శాంతియుత ఓటింగ్ అరుదుగా జరుగుతుందని చెప్పారు. సాయంత్రం లెక్కింపు ప్రారంభమైన వెంటనే మొదటి రౌండ్ నుంచే ఆధిక్యం సాధించడం అభ్యర్థి బలం ఏ స్థాయిలో ఉందో స్పష్టమైంది. ప్రతి రౌండ్‌లో ఆధిక్యం పెరుగుతూ చివరకి 337 ఓట్ల భారీ మెజారిటీతో సర్పంచ్ పదవి కైవసం కావడం గ్రామాన్ని సంబరాల్లో ముంచేసింది. యువత బాణసంచా కాల్చి సంబరాల్లో పాల్గొన్నారు.



మహిళలు హర్షధ్వానాలు చేస్తూ అభ్యర్థిని భుజాల మీద ఎత్తుకుని ఊరేగించారు. సర్పంచ్‌గా ఎన్నికైన నాయకురాలు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ "ఈ విజయం నా విజయం కాదు%ొ% ఇది అన్నారం ప్రజల విజయం. 337 ఓట్లతో ఇచ్చిన తీర్పు మీ విశ్వాసం ఎంత గొప్పదో ప్రపంచానికి చూపించింది. నేను పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను%ొ% మీరు నాతో నిలబడండి. గ్రామం మొత్తం మార్చేద్దాం. అని అన్నారు.

# అమీన్పూర్ భవానిపురంలో తుల్జా భవాని షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం

## 60 లక్షలకుపైగా ఆస్తి నష్టం -షార్ట్ సర్క్యూట్ కారణమనే అనుమానం

**అమీన్పూర్ అక్షర విజేత :** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని భవానిపురం కాలనీలో ఉన్న తుల్జా భవాని షాపింగ్ మాల్‌లో 10/12/2025 బుధవారం తెలవారుజామున సుమారు 2.15గంటల సమయంలో ఆకస్మికంగా భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో మాల్‌లోని వస్త్రాల గోదాములు, షెల్ఫ్‌లు, ఫర్నిచర్, నిల్వ ఉంచిన స్టాక్ పూర్తిగా మంటలకు ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు రెండు ఫైరింజన్లు రాత్రంతా శ్రమించి మంటలను పూర్తిగా ఆర్పివేశారు ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ ప్రమాదంలో సుమారు ?60 లక్షలకుపైగా ఆస్తి నష్టం జరిగినట్లు మాల్ యజమాని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయానికి మాల్ మూసివేసి ఉండడం వల్ల ఎటువంటి




ప్రాణనష్టం జరగలేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# కేసి తండా గ్రామం ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి



జాటోత్ స్వరూప రవిందర్ నాయక్






**అక్షర విజేత మహేశ్వరం :** కేసి తండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని కేసి తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి జాటోత్ స్వరూప రవిందర్ నాయక్, అన్నారు.మహేశ్వరం మండల కేంద్రం కోత్వాల్ చెర్వు తాండ గ్రామ పంచాయతి అభ్యర్థిగా జాటోత్ స్వరూప రవిందర్ నాయక్ పోటీ చేస్తున్నారు. అన్ని పార్టీలకన్నా అందరి అభ్యర్థుల కన్నా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నందున గెలిచిన వెంటనే అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకొచ్చే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. తండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని జాటోత్ స్వరూప రవిందర్ నాయక్ అన్నారు. గ్రామ సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా చేస్తానని ప్రజలకు సేవ చేయడానికి ప్రజల ముందుకు వస్తున్నానని ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు నా గుర్తు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# శ్రీరాములపల్లి సర్పంచ్ అభ్యర్థి ప్రజలను బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని

## వేడుకుంటున్న పోలి శ్రీనివాస్

**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి :** శ్రీరాములపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పోలు శ్రీనివాస్ ప్రజల నుంచి విశేష స్పందన: శ్రీరాములపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న పోలు శ్రీనివాస్ గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని గ్రామస్తులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను..అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల..పోలు శ్రీనివాస్ కు, గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. సర్పంచి అభ్యర్థి పోలు శ్రీనివాస్ ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, శ్రీరాములపల్లి గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి పోలు శ్రీనివాస్ అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న పోలు శ్రీనివాస్ భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి బ్యాట్




గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని శ్రీరాములపల్లి గ్రామస్తులను వేడుకుంటున్నారు.

# శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి :** శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు తమ ఆరోగ్యం, పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. శుక్రవారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. దీనివల్ల చాలామంది మహిళలు రక్తహీనత గురించి తెలుసుకుని అధిగమించారని అన్నారు. తమ పిల్లలు ఎంత బరువు, ఎంత ఎత్తు ఉండాలి అనే విషయం పట్ల తల్లులకు అవగాహన పెరుగుతోందని తెలిపారు. తద్వారా పిల్లలకు పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని తెలిపారు. ఆట పాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా



ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగ పిల్లలు ఉన్నట్లయితే వారిని భవితా కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టీఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో



అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# తలారి ప్రసాద్ పార్థివ దేహానికిని వాళులర్పించిన పరికపల్లి






**అక్షర విజేత ఖమ్మం:-** పెద్ద మునగాల తలారి ప్రసాద్ 55 సం.అనారోగ్యం తో మృతి చెందారు వారి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరినారు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను దేగల వెంకటేశ్వర్లు చింతల ముత్తయ్య తిప్పటి నరసింహ రావు సోల శ్రీను పిట్టల వెంకటేష్ తలారి చిన్న గురవయ్య రత్తయ్య ముల్లగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పరువు నష్టం కేసులో కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్

## చివరికి క్షమాపణ చెప్పక తప్పదా.?



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యల కేసులో మంత్రి కొండా సురేఖను ప్రజాప్రతినిధుల కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. కేటీఆర్ వ్యక్తిగత జీవితంపై, నాగార్జున కుటుంబ సభ్యులపై అభ్యంతరకర ఆరోపణలు చేసినందుకు కేటీఆర్ రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ప్రస్తుతం ఆ కేసు విచారణ కీలక దశలో ఉంది. కోర్టు ఇప్పటికే సురేఖ హాజరు కావాలని ఆదేశించినప్పటికీ, ఆమె పలుమార్లు కోర్టుకు రాలేదు. దీంతో కోర్టుఎన్ డబ్ల్యూ, జారీ చేసి, తదుపరి విచారణను వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 5న వాయిదా వేసింది. కేటీఆర్ తరపున సాక్ష్యాలు నమోదు ప్రాసెస్ ఇప్పటికే ప్రారంభమైంది. నాగార్జున కేసులో క్షమాపణ కానీ కేటీఆర్ విషయంలో ఎందుకు మౌనం? ఇదే తరహా కేసులో నటుడు నాగార్జున కూడా ముందుగా పరువు నష్టం దావా వేశారు. అన్ని సాక్ష్యాలు సమర్పించి కేసును సీరియస్‌గా తీసుకున్నారు. అయితే ఒక అర్ధరాత్రి కొండా సురేఖ నాగార్జునకు ట్విటర్‌లో క్షమాపణలు చెప్పడంతో, మరుసటి రోజే నాగార్జున తన పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు. అంటే, నాగార్జునకు సురేఖ క్షమాపణ కోరారు. కానీ కేటీఆర్ విషయంలో మాత్రం తీవిగా ముందుకు సాగుతున్నారు. రాజకీయ విమర్శలు కాదు వ్యక్తిగత దూషణలు, కొండా సురేఖ చేసినవి సాధారణ రాజకీయ ఆరోపణలు కాదని, రెండు కుటుంబాల్లోని మహిళలను అవమానించే రీతిలో ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ వ్యాఖ్యల కారణంగా సోషల్ మీడియాలో భారీ చర్చలు జరిగాయి. మహిళా మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని పలువురు అభిప్రాయపడ్డారు.

**చివరికి పరిష్కారం ఎటువైపు?**

నాగార్జునకు సారీ చెప్పడం ద్వారా ఒక కేసు ముగిసింది. కానీ కేటీఆర్ విషయంలో సురేఖ ఎలాంటి క్షమాపణ చెప్పలేదు, చెప్పాలనే సంకేతాలు కూడా కనిపించట్లేదు. అందువల్ల ఈ కేసు న్యాయపరంగా తేల్చుకునే దిశగా సాగుతోంది. ఎన్ డబ్ల్యూ, జారీ కావడంతో కేసు మరింత సీరియస్ మలుపులోకి వెళ్లింది. కోర్టుకు హాజరుకాని పరిస్థితిలో, వచ్చే విచారణలో సురేఖ ఏ దిశలో అడుగులు వేస్తుందనే దానిపై అన్ని దృష్టులు నిలిచాయి.

# సేఫ్టీ లోపాలు వెలుగులోకి... ఐరన్ పరిశ్రమలో కార్మికుడు దుర్మరణం...

## ఐరన్ యూనిట్ దుర్ఘటన కుటుంబంలో వెలుగు చెందిన విషాదం...

## నిత్యం రెండు షిఫ్ట్ లతో ఇబ్బందులకు గురవుతున్నాం...



**అమీన్ పూర్ అక్షర విజేత :** అమీన్ పూర్ మండల పరిధిలోని గండిగూడెం చైతన్య ఐరన్ కంపెనీలో రాజు అనే కార్మికుడు మృతి చెందాడు. పారిశ్రామిక వాడలో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నావి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు ఆఫీసులకే పరిమితం కావడంతో అమాయక కార్మికులను పొట్టన పెట్టుకుంటున్న పరిశ్రమల యాజమాన్యం, సేఫ్టీ పరికరాలు సరైన విధంగా అందించకపోవడమే కారణమని సహచరులు ఆరోపిస్తున్నారు. తోటి కార్మికుల వివరణ కోరగా... ఐరన్ పరిశ్రమలో హార్డ్ వర్క్ ఉండడంతో ఒకే షిఫ్టు ఏర్పాటు చేయండి సార్ అని వేడుకుంటున్న తోటి కార్మికులు, నిత్యం రెండు మూడు షిఫ్టులు చేయిస్తుండడంతో నరకయాతన పడుతున్నమని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భగభగ మండే రాడు గ్లౌజులు వేసుకుని చేతులతోని పట్టుకోవాలంటే భయమేస్తుంది అని కన్నీరు పెట్టుకున్న కార్మికులు, ఇప్పటికైనా తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి చనిపోయిన రాజు అనే కార్మికునికి న్యాయం చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈఎస్ఐ పిఎఫ్ అనే సౌకర్యాలు ఏర్పాటు చేయించి కార్మికుల కష్టాలను గుర్తించాలని వేడుకున్న కార్మికులు,

# యధావిధిగా జరగనున్న పిప్పడ్ పల్లి పంచాయతీ ఎన్నిక




**అక్షరవిజేత,రాయికోడ్ :** ఈనెల 14వ తేదీన జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్ పల్లి గ్రామానికి చెందిన చాల్కి రాజు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తు కొన్నిరోజులక్రితం ఆత్మహత్య చేసుకోగా ఆ గ్రామానికి ఎన్నికలు జరుగుతాయో లేదో అని సందిగ్ధత నెలకొన్న నేపథ్యంలో పై అధికారులు ఎన్నిక నిలిపివేయమని ఆదేశాలు రానందున అలాగే బరిలో ఇద్దరు అభ్యర్థులు ఉన్నందున యధావిధిగా పిప్పడ్ పల్లి పంచాయతీ ఎన్నిక జరుగుతుందని ఎటువంటి అనుమానాలు పెట్టుకోకుండా ఓటర్లు ఆదివారం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల ఎన్నికల అధికారి మసూద్ షరీఫ్ తెలిపారు.

# భూతాయి బి గ్రామపంచాయతీలో సిడం అనిత భర్త నాగోరావ్ ప్రచార వేడెక్కింది

అభివృద్ధి మార్గంలో భూతాయి బి మీ ఒక్క ఓటు నాకు బలం అని సిడం అనిత.

కత్తెర గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధిని మా చేతుల్లో పెట్టండి, సర్పంచ్ అభ్యర్థి.





**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్ర పరిధిలోని భూతాయి బి గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న సిడం అనిత భర్త నాగోరావ్ ఊపందుకుంది. కత్తెర గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలంటూ అనిత ప్రజలను ఇంటింటా కలుసుకుంటూ ప్రచారం చేపట్టారు. గ్రామంలో తిరుగుతూ ప్రజల సమస్యలను నేరుగా విని, అభివృద్ధి ప్రధాన లక్ష్యమని అనిత తెలిపారు. భూతాయి బి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పల్లెల్లో వీధి దీపాల ఏర్పాటు, శానిటేషన్ మెరుగుదల, మహిళల స్వయం సహాయక సంఘాలకు మద్దతు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానన్నారు. గ్రామంలోని కాలనీల్లో ప్రచారానికి ప్రజల స్పందన అధికంగా కనిపించింది. మహిళలు, యువత, వృద్ధులు మంచి సంఖ్యలో అనితకు మద్దతు తెలియజేశారు. కత్తెర గుర్తును విజయపథంలో నిలబెట్టాలని గ్రామ పెద్దలు కూడా ఆకాంక్షించారు. అనిత మాట్లాడుతూ, మీ ఒక్క ఓటు నాకు విజయం దిశగా ముందడుగు. గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తా. కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి అని కోరారు. నాగోరావ్ కూడా గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, అనితను గెలిపించాలంటూ విజ్ఞప్తి చేశారు. భూతాయి బి గ్రామంలో ఎన్నికల వేడి జోరుగా కొనసాగుతుండగా, అనిత ప్రచారం గ్రామ పౌరుల్లో చురుకుదనం పెంచుతోంది.

# జాతర్ల గ్రామంలో సిడం కృష్ణ సర్పంచ్ ప్రచార యాత్ర

అభివృద్ధి హామీలతో ప్రజల్లో నమ్మకం పెంచుతున్న బ్యాట్ గుర్తు అభ్యర్థి.

ప్రతి ఇంటి సమస్య తెలుసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్న సర్పంచ్ అభ్యర్థి.





**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని జాతర్ల గ్రామంలో సర్పంచ్ పదవికి బ్యాట్ గుర్తుతో పోటీ చేస్తున్న సిడం కృష్ణ ఘనమైన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి వాడను సందర్శిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సిడం కృష్ణకు పూర్తి స్థాయి మద్దతు ప్రకటించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు, వీధి దీపాలు, పక్కా ఇండ్లు, శానిటేషన్ వంటి అంశాల్లో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వస్తున్న అభ్యర్థికి ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారు. సిడం కృష్ణ మాట్లాడుతూ, మీ అమూల్యమైన ఒక్కో ఓటు నాకు శక్తి. జాతర్ల గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి బ్యాట్ గుర్తుకు మీ ఓటు నాకు కావాలి. నన్ను గెలిపిస్తే గ్రామం మొత్తం మార్పు ఎలా ఉంటుందో చూపిస్తా అని అన్నారు. ప్రచార యాత్రలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు.

# మోర్కండి గ్రామంలో టెకం మోహన్ సర్పంచ్ అభ్యర్థిత్వానికి ప్రజల నుంచి విశేష స్పందన






**అక్షర విజేత,బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని మోర్కండి గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న టెకం మోహన్‌కు గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన మోహన్, గ్రామస్తులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడిన టెకం మోహన్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ఆయన ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల మోహన్‌కు గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు. మోహన్ ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, మోర్కండి గ్రామంలో పలు వాడల్లో ప్రజలతో కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందుంచిన మోహన్, గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో మోహన్ భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.బాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెల్పించగలరు.

# పండ్లు కూరగాయల్లో ఔషధాలు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** అంటువ్యాధులు ప్రబలకుండా వ్యాక్సిన్లు వేసుకోవడం త్వరలోనే పాత ఫ్యాషన్ అయిపోబోంతోంది. ఎందుకంటే అంటువ్యాధుల్ని అరికట్టే కాయగూరలు, ఆకుకూరలు తయారవుతున్నాయి గనుక. క్యాన్సర్ వంటి రోగాలు రాకుండా చేసుకోవడం చాలా సులువైపోబోతోంది. ఎందుకంటే మన శరీరంలో క్యాన్సర్ కారకాలను నిరోధించే బంగాళాదుంపలు, ఆకుకూరలు తయారవుతున్నాయి గనుక. రానురాను తాజా పండ్ల స్థానాన్ని టిన్నుల్లో భద్రపరిచే పండ్ల రసాలు ఆక్రమిస్తున్నాయి. దాని వల్ల తాజా పండ్లకుండే సువాసన, రుచి పోతోందనే బాధ ఇకపై మనకు అక్కరలేదు. ఎందుకంటే శాస్త్ర వేత్తలు లేబరేటరీల్లో ప్రస్తుతం తయారుచేస్తున్న మొక్కలు గనక క్షేత్రాల్లోకి వచ్చేస్తే ఇకపై టిన్నుల్లో పెట్టిన పండ్లరసాలకు తాజాదనం, రుచి ఎన్నాళ్లున్నా ఎక్కడికీ పోదు. పైగా పండ్లకు మధుర సువాసనలను మనకు కావలసినంత మోతాదులో సమకూర్చుకోవచ్చు. టమాటా రసం, పేస్టు టిన్నుల్లో పెట్టినా అప్పుడే తయారుచేసిన పేస్టు మాదిరిగా ఉండేట్లు చేసుకోవచ్చు. ఇవన్నీ ఎలా సాధ్యం అనుకుంటున్నారా? జనిటిక్ ఇంజనీరింగ్లో జరుగుతున్న పరిశోధనలు త్వరలోనే ఈ విచిత్రాలను సుసాధ్యం చేయబోతున్నాయి. ఇప్పటివరకు వ్యవసాయ శాస్త్రవేత్తలు మొక్కల్లో మనకు కావలసిన లక్షణాలను హైబ్రిడ్ పద్ధతుల్లో ప్రవేశపెడుతూ వచ్చారు. ఇప్పుడు జెనిటిక్ ఇంజనీరింగ్ ద్వారా నేరుగా మొక్కల్లో మనకు కావలసిన లక్షణాలను ప్రవేశపెట్టడం సాధ్యమవుతోంది. ఇప్పటికే మార్కెట్లోకి అనేక రకాల జన్యుమార్పిడి ఆహార పదార్థాలు వచ్చాయి. ఉదాహరణకు జన్యుమార్పిడి పద్ధతిలో ఉత్పత్తి అయిన మొక్కజొన్న, సోయా చిక్కుడు అమెరికా మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. అయితే ఐరోపాలో మాత్రం ఇటువంటి జన్యుమార్పిడి ఆహారానికి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. అయినప్పటికీ జన్యుమార్పిడి ఆహారంలోని సౌలభ్యం రీత్యా వీటిపై విపరీతంగా పరిశోధనలు జరుగుతున్నాయి. జన్యుమార్పిడితో రకరకాల ఆహారపదార్థాలు తయారుచేయడానికి ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. ఆ ప్రయత్నాల్లో భాగంగానే ఇటీవల బ్రిటన్ మొట్టమొదటి జన్యుమార్పిడి ఆహార పదార్థం-టమాటా పేస్టు సూపర్ మార్కెట్ షెల్ఫ్ ల్లోకి ఎక్కింది. సాధారణ పద్ధతుల్లో టమాటాలు ఇంకా పచ్చిగా ఉండగానే చెట్లనుండి కోసి కృత్రిమంగా పండేట్లు చేస్తారు. అప్పుడు దానినుండి పేస్టు, రసం వగైరా తీసి టిన్నులకు ఎక్కిస్తారు. దీనివల్ల టమాటాకు సాధారణంగా పండేప్పుడు వచ్చే సువాసన రాకుండా పోతుంది. కాని ఇప్పుడు శాస్త్రవేత్తలు జనిటిక్ ఇంజనీరింగ్ ద్వారా టమాటాలోని సువాసన యథాతథంగా ఉండడమే కాదు అది మరింత సువాసన భరితంగా ఉంటేట్లు చేయగలిగారు. ఇప్పుడు బ్రిటన్లో ఇటువంటి టమాటా పేస్టుకోసం ప్రజలు ఎగబడుతున్నారట. ఈ పేస్టుకు జన్యుమార్పిడిద్వారా శాస్త్రవేత్తలు మరికొన్ని లక్షణాలు కూడా వచ్చేట్లు చేశారు. జన్యుమార్పిడి టమాటా పేస్టులో నీటి శాతం తక్కువ ఉంటుంది. అందువల్ల రుచికూడా సాధారణ టమాటా పేస్టుతో పోలిస్తే ఎక్కువగా ఉంటుంది. పైగా జన్యుమార్పిడి టమాటా పేస్టు పిస్తా, పిజ్జా బేస్ల కు త్వరగా అతుక్కుంటుందట. జన్యుమార్పిడి కాయగూరల్లోని తమాషా టమాటాలతో ఆగిపోలేదు. క్యాన్సర్ నివారించే క్యాబేజి కూర, కోసుకూరలను జన్యుమార్పిడి పద్ధతుల్లో రూపొందిస్తున్నారు. కాయగూరల్లో వాటికి రుచి, వాసనలు ఇచ్చే రకరకాల 'ఫైటోకెమికల్స్' మొక్కసంబంధమైన రసాయనాలు,ఉంటాయి. కొన్ని రకాల 'ఫైటోకెమికల్స్' మొక్కలను ఇతర చీడపీడలనుండి రక్షిస్తాయికూడా, క్యాజెజి కూర, కోసుకూరల్లో 'సినిగ్రిన్' అనే పదార్థం, దాని నుండి ఉత్పత్తి అయ్యే 'ఐసోథియోసియానేట్' అనే పదార్థం జంతువులను క్యాన్సర్నుండి రక్షిస్తాయి. ఈ రసాయనిక పదార్థాలు మన శరీరంలోని కాన్సర్ కారక కణాలపై పని చేసి అవి క్యాన్సర్ కణాలుగా 'ఎదగక' ముందే 'ఆత్మహత్య' చేసుకునేట్లు చేస్తాయి. క్యాబేజీ కూరలో ఉండే 'సల్ఫోరఫేన్' అనే పదార్థం క్యాన్సర్ కారక రసాయనాలను అంతం చేస్తుంది. ఇప్పుడు నార్విచ్ పరిశోధనా పార్కుకు చెందిన శాస్త్రవేత్తలు ఈ సల్ఫోరఫేన్కు మాతృక అయిన 'గ్లూకోరఫెనిన్' అనే పదార్థం ఎక్కువగా ఉండే క్యాబేజీ కూర మొక్కలను తయారుచేస్తున్నారు. ఈ కూర తింటే ఇక మనకు క్యాన్సర్ రాదు. ఇది జయప్రదమైతే ఈ టెక్నాలజీని ఇరత కూరగాయలకు బదిలీచేస్తామని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది తొందరగా జరిగితే మానవాళికి క్యాన్సర్ మహమ్మారి పీడ విరగడవుతుంది కదా! జన్యుమార్పిడి పరిశోధనలు అక్కడితో ఆగిపోలేదండీ! మన శరీరంలో క్యాన్సర్ను కలిగించే 'ఫ్రీ రాడికల్స్'ను తటస్థీకరించే ఆక్సిడెంట్లు అధికంగా గల కూరగాయలు, పండ్లను పెద్దఎత్తున ఉత్పత్తిచేయడానికి పరిశోధనలు సాగుతున్నాయి. అలాగే పండ్లు, కూరగాయల్లో విటమిన్ల శాతాన్ని పెంచేందుకు కూడా జన్యుమార్పిడిపద్ధతులు ఉపయోగిస్తున్నారు. ఇంకా కొన్ని పరిశోధనలు ఒక కొలిక్కి వస్తే మనం కలరా వంటి అంటువ్యాధుల నివారణ కోసం వ్యాక్సిన్లు వేసుకోనక్కరలేదు. మనం తినే ఆహార పదార్థాలే ఆ పనిచేస్తాయి. మనం తినే బంగాళదుంపలు, అరటిపండ్లలో కొన్ని నిర్దిష్టమైన రోగాలను పోలిన 'డమ్మీ' ప్రోటీనులు ప్రవేశపెడతారు. వాటిని తినగానే శరీరం ఆ ప్రోటీనులకు 'యాంటీబాడీలు' తయారు చేసుకుంటుంది. ఫలితంగా శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంటే మనం ఇకపై యాంటీ బయాటిక్ మందులు వాడడానికి బదులు ఎంచక్కా జన్యుమార్పిడి పండ్లు, కూరగాయలు తింటే సరపోతుందన్నమాట. ఇప్పటికే బేకరీల్లో జన్యుమార్పిడి ద్వారా రూపొందించిన ఈస్టు వంటి పదార్థాలు బాగా ఉపయోగించుకుంటున్నారు. మామూలు పాలనుండి జున్ను తయారుచేసే ఏజెంట్లను జన్యుమార్పిడి ద్వారా రూపొందిస్తున్నారు. ఇక్కడితో అయిపోలేదు..కావలసిన సువాసనలతో, కావలసిన రుచుల్లో రకరకాల పండ్లు, కూరగాయలు లేబరేటరీల్లో రూపొందించుకునే రోజులను జన్యుమార్పిడి సాంకేతిక పరిజ్ఞానం త్వరలోనే మనముందుకు తేనుంది. ఇవన్నీ మనకు చాలా దూరంలో లేవండి! వచ్చేస్తున్నాయ్! త్వరలో మన మార్కెట్లను ముంచెత్తబోతున్నాయ్.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భీమదేవరపల్లి,ఎలకతుర్తి మండలాల సర్పంచ్‌లకు అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షర విజేత, హుస్నాబాద్ ప్రతినిధి:** సర్పంచ్ లుగా గెలిపించిన గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పని చేయాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటాం. గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామన్న మంత్రి. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.**

తెలంగాణ గ్రామ పంచాయతీ మొదటి దశ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం లో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ జరిగింది. గెలిచిన సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు. గాంధీజీ కలలు కన్న విధంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి ప్రజల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం చేసుకోవాలి. ప్రజా పాలన ప్రభుత్వం లో గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో మంజూరు చేసింది. రెండవ దశ త్వరలోనే ప్రారంభం అవుతాయి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇంకా ఎవరికైనా రాకపోతే అర్హులకు ఉచిత విద్యుత్ ఇచ్చేలా చేయాలి. అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తున్నాం కొత్తగా పేర్లు కూడా చేర్చాం ఇది నిరంతర ప్రక్రియ నూతన ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలి. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం మన నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శంగా స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం. భీమదేవరపల్లి లో 15 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఎలకతుర్తి లో 11 గ్రామ పంచాయతీ లకు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. సర్పంచ్ లు పార్టీలకు అతీతంగా గెలిచినప్పటికీ ఆయా పార్టీల నా నియోజకవర్గం లో 173 గ్రామ పంచాయతీ లకు 16 ఏకగ్రీవంగా గెలిచాడు. 14 తారీకు చిగురు మామిడి ఎన్నికలు ఉన్నాయి 17 హుస్నాబాద్, కోహెడ అక్కన్న పేట,సైదాపూర్ మండల ఎన్నికలు జరుగుతాయి. మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది. మిగిలిన మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ముఖ్యమంత్రి కేబినెట్ మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నాం. నా తరుపున మీకు లేఖలు పంపించడం జరిగింది అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది అన్ని రంగాల్లో నెంబర్ ఉండేలా కృషి చేస్తున్నాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసుకొని ఈ ప్రాంతానికి నీళ్ళు అందిస్తాం. వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాం నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మేము కలిసి గ్రామాల అభివృద్ధికి పని చేస్తాం. నా నియోజకవర్గంలో ఉన్న 173 మంది సర్పంచ్ లకు పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ప్లాన్ ఆఫ్ యాక్షన్ పై శిక్షణ ఉంటుంది. శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించండి దానికి సంబంధించిన నివేదిక తయారు చేయాలని వైస్ చాన్సలర్ ను కోరుతున్న జిల్లా మంత్రులం కలిసి ముఖ్యమంత్రి కోరుతాం.

# కోహెడ ప్రజలను సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని

వేడుకుంటున్న బందెల సుజాత, బాలకిషన్



**అక్షర విజేత, కోహెడ ప్రతినిధి:** కోహెడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బందెల సుజాత, బాలకిషన్ ప్రజల నుంచి విశేష స్పందన: కోహెడ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న బందెల సుజాత, బాల కిషన్ గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని బందెల సుజాత, బాలకిషన్ గ్రామస్తులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని బాడుగుల చెరువు సుందరీ కరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు మరియు బాడుగుల చెరువు సుందరీకరణ, వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను..అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల.. బందెల సుజాత బాలకిషన్ కు, గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. బందెల సుజాత బాలకిషన్ ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, కోహెడ గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి బందెల సుజాత, బాలకిషన్ అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న బందెల సుజాత, బాలకిషన్ భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి బందెల సుజాత, బాలకిషన్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని కోహెడ గ్రామస్తులను వేడుకుంటున్నారు.

# టీఎన్జీవోస్ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయండి










జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు.

**అక్షర విజేత ఖమ్మం:-** టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ “కార్యవర్గ సమావేశం” టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ టీఎన్జీవోస్ యూనియన్ మెంబర్షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని,2026 సంవత్సరానికి సంబంధించిన నూతన డైరీని మీ అందరి సహకారంతో రూపొందించి, అతి త్వరలోనే మీ ముందుకు తీసుకువస్తామని అదేవిధంగా రాష్ట్ర సంఘం మరియు జిల్లా సంఘం పిలుపు ఇచ్చే ఏ కార్యక్రమానికైనా యూనియన్ బాధ్యులు, ప్రాథమిక సభ్యులు విరివిగా పాల్గొంటూ యూనియన్ కార్యకలాపాలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాల్లో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని, అందరూ బాధ్యతగా యూనియన్ మెంబర్షిప్ తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా హాజరైన కార్యవర్గ సభ్యులు ఈ క్రింది ఎజెండా అంశాలపై మాట్లాడుతూ ఈ కింది నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. 2026 సంవత్సరం మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు 2026 సంవత్సరం డైరీ %ఽ% క్యాలెండర్ ముద్రణపై తగు సలహాలు, సూచనలు చేశారు జిల్లా కమిటీ నుండి రిటైర్డ్ మరియు ట్రాన్స్ఫర్ అయిన కార్యవర్గ సభ్యుల స్థానాలను నూతన సభ్యులతో భర్తీ చేసే అంశంపై నిర్ణయాలు తీసుకున్నారు. టీఎన్జీవోస్ కేంద్ర సంఘం పిలుపు మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలు అమలు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డి.ఏ లు, పెండింగ్ బకాయిలు, ఇ.హెచ్.ఎస్ కార్డులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కార్యవర్గ సమావేశం తీర్మానించింది ఈ యొక్క సమావేశంలో టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘ నాయకులు జెడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, ఎస్.లలిత కుమారి, సహాయ కార్యదర్శులు ఎస్.రాధిక రెడ్డి, తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, హరికృష్ణ కోణార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.విజయ, ఈ.రవిచంద్ర , ఖమ్మం నగర అధ్యక్ష,కార్యదర్శులు బెజ్జంకి ప్రభాకరాచారి, పోలవరపు ఆంజనేయులు వైరా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు విజయ్, పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న, శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు, రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు, లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్, రవి కుమార్ హాస్టల్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, అబ్దుల్ ముఖిత్, ఎన్.రవి, రాజు, దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత ఉత్సాహభరితంగా జరిగిన బాలోత్సవం ముగింపు సంబరాలు








**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం మంచికంటి ఫంక్షన్ హాల్ నందు మూడు రోజుల పాటు జరిగిన బాలోత్సవం సంబరాల ముగింపు సభ జరిగింది.. ఈ సభకు బాలోత్సవం కన్వీనర్, బివికె ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత మరియు టి పి ఎస్ కె రాష్ట్ర కార్యదర్శి కానూరి హిమబిందు మాట్లాడుతూ పిల్లలకు ఇటువంటి కార్యక్రమాలు పెట్టడం వలన వారు ఉల్లాసంగా ఉత్సాహంగా అందరితో కలిసి పోయి ఆనందముగా వుండటానికి ఈబాలోత్సవాలుఉపయ్యోగపడతాయని, ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ కు సంబంధించిన ప్రదర్శనలు ఇచ్చారని రానున్న కాలంలో మరింత ఉత్సాహంగా బాలోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తామని సహకరించిన స్కూల్ యాజమాన్యం , టీచర్స్ మరియు పేరెంట్స్ కు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, జెవివి రాష్ట్ర నాయకులు అలవాల నాగేశ్వరరావు, టి పి ఎస్ కె బాధ్యులు ఎమ్ తిరుమల చార్యులు, ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక నాయకులు వివి లక్ష్మీనారాయణ, సామినేని నాగేశ్వరరావు,వి మ్మైహన్, ఎన్ గోవిందరావు, జనార్ధన స్వామి, ఎస్ కె అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం,ఏడు నూతల రవి కుమార్, భాస్కర్ రావు, శివన్నారాయణ, జిరామారావు, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, జానీ, వెంకట్రావ్ ,ఎమ్ సుబ్బారావు, అబీద్ అలీ, పి రామకృష్ణ, విజయలక్ష్మి, కె మల్లిక,పి ప్రమీల, సీత, రామ శేఖరం, వసుంధర,జి శ్రీదేవి, పి అరుణ కుమారి, ఎ విప్లవ్,డి ఇ తిరుపతిరావు, బండారు రమేష్,రౌతు రవి,డ్యాన్స్ మాస్టర్స్ భరత్ మాష్టారు, లారెన్స్ మాష్టారు, కాంపల్లి బాలు ,అలేఖ్య టీచర్,తులశమ్మ, స్వేచ్ఛ కొండలు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం వివిధ ప్రదర్శనలలో ప్రధమ, ద్వితీయ, తృతీయ మరియు కన్సోలేషన్ బహుమతులు అందచేయడం జరిగింది.. పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టీసిపేషన్ బహుమతిగా సర్టిఫికేట్స్ అందించారు.

# నిమ్మకాయల పంపులో వరి ధాన్యం బస్తాలు దగ్ధం




**అక్షర విజేత, గణపురం:** గణప సముద్రం సరస్సు శివారు నిమ్మకాయల పంపులో శుక్రవారం దాన్యం బస్తాలు దగ్ధమయ్యాయి. బాధిత రైతు బండి కుమారస్వామి గౌడ్ కథనం ప్రకారం సుమారు రెండు ఎకరాల్లో 15 రోజుల క్రితం బిపిటి వరి కోసి అక్కడే ఆరపోసి బస్తాలలో నింపి నిలువ చేసినట్లు ఆయన తెలిపారు.పంట పొలాలు మొత్తం బురద మయంగా ఉండడంతో రహదారి సరిగా లేకపోవడంతో దాన్ని బస్తాలు అక్కడే ఉండగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సమీపంలోని పంట పొలాల్లో వరిగడ్డి ని కొందరు దగ్ధం చేస్తున్న క్రమంలో ఇటువైపుగా మంటలు వ్యాపించి ధాన్యం బస్తాలు దగ్ధమైనట్లు కుమారస్వామి విలపిస్తూ తెలిపారు. తమకు ఇంట్లో అవసరం కోసం బిపిటి ధాన్యం పండించడం జరిగిందని పంట పొలంలో నిల్వచేసిన ధాన్యం బస్తాలు దగ్ధం కావడంతో తమకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. దగ్ధమైన దాన్యం బస్తాలను మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, నారగాని మోహన్ గౌడ్ లు పరిశీలించి కుమార స్వామి గౌడ్ కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# చినుకు చినుకుతో వరదైతది మీ అమూల్యమైన ఓటుతో గెలుపైతది.!




## మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అని విజ్ఞప్తి.!!

## సర్పంచ్ అభ్యర్థి ఆర్, వెంకటేశ్వర్.!!!





**అక్షర విజేత,శివంపేట :** మునుపు గ్రామాన్ని అభివృద్ధి చేసింది మనమే ఇక మీదట అభివృద్ధి చేయబోయేది మనమే అభివృద్ధి చేయాలంటే కత్తెర గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేయండి.గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే వారికి ఓటు వేసి గెలిపించాలని శివంపేట మండలఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఇంటింటా ప్రచార కార్యక్రమంలో అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయమాటలు నమ్మి ఉరును ఆగం చేసుకోవద్దు . మీ ఓటుతో ఊరును బాగు చేసుకోవాలని అన్నారు. మాయమాటలు నమ్మి ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామాభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాజీపేట వెంకటేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, తాజామాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థి రాజి పేట వెంకటేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ బిరాస అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీనరసయ్య, శివంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుక్కింద గ్రామం అభివృద్ధే లక్ష్యం

కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

పాలకురాలిగా కాదు మీ ఇంటి సేవకురాలిగా వస్తున్న

పదవి కోసం రాలేదు మన ఊరి ప్రగతి కోసం వస్తున్న

గెలిపిస్తే సర్పంచ్ అవుతా కానీ ఎప్పటికీ మీ ఇంటి మనిషిగా ఉంటా

కుక్కింద గ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల మాణెమ్మ రాములు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తానని కుక్కింద మనిషిగా మనిషిగా వస్తున్నానని ఆమె స్పష్టం చేశారు మనిషిగా మనిషిగా వస్తున్నానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల మానెమ్మ రాములు అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటరు దేవుళ్లను ఆమె విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ధారూరు మండల పరిధిలోగల కుక్కింద గ్రామంలో కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకురాలిగా రావడం లేదని మీ ఇంటి మనిషిగా వస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. నేను పదవి కోసం రావడంలేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆమె తెలిపారు. గెలిస్తే సర్పంచ్ అవుతా కానీ ఎప్పటికీ మీ మనిషిగా ఉంటానని ఆమె వెల్లడించారు.

# నేరేడుగొమ్ము మండలంలో విస్తృతంగా సర్పంచ్ ఎన్నికల ప్రచారం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ నియోజకవర్గంలో ఈనెల 17వ తారీఖున జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నేరేడుగొమ్ము మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం మండల ముఖ్య నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఏ పల్లెలో చూసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్న గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారు నేరేడుగొమ్ము మండలంలోని మండల కేంద్రం, కొత్తపల్లి కొత్తపల్లి, పెద్దమునిగల్ వైజాగ్ కాలనీలో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రచారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలోని బి ఆర్ స్ పార్టీ పాలనలో ఏ ఒక్క గ్రామం కూడా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు ఈ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో, ప్రతి పల్లెలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు తెలంగాణలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకుంటే మీ గ్రామాలు అభివృద్ధిలో ముందుండే అవకాశం ఉంది కాబట్టి కాంగ్రెస్ సర్పంచులను గెలిపించుకోవాల్సిందిగా ప్రజలను కోరారు గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పరిపాలనలో సర్పంచులకు మరియు ఇతర ప్రజాప్రతినిధులకు ఎలాంటి నిధులు లేక ఎక్కడి అభివృద్ధిలో అక్కడనే ఆగిపోయాయని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే మీ గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని అన్నారు

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు మెంబర్లకు ఘన సన్మానం




**అక్షర విజేత, గణపురం :** గణపురం గ్రామపంచాయతీ ఎన్నికల్ల లో సర్పంచ్‌గా విజయం సాధించిన కట్కూరి రాధిక శ్రీనివాస్ శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నూతన సర్పంచ్ చురుగ్గా కృషి చేయాలని అన్నారు. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై,వారి సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే నిజమైన ప్రజాస్వామ్య బలమని, ప్రజలకు సేవ చేయడం ద్వారా విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ఎమ్మెల్యే ఆశీస్సులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, శుభ్రత, రహదారులు, నీటి సదుపాయాలు, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలలో గెలుపొందిన వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజిపేట వెంకటేశ్వర్ గెలుపు శివంపేట అభివృద్ధికి మలుపు!!





**అక్షర విజేత,శివంపేట :** మునుపు గ్రామాన్ని అభివృద్ధి చేసింది మనమే ఇక మీదట అభివృద్ధి చేయబోయేది మనమే అభివృద్ధి చేయాలంటే కత్తెర గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేయండి.గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే వారికి ఓటు వేసి గెలిపించాలని శివంపేట మండలఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఇంటింటా ప్రచార కార్యక్రమంలో అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయమాటలు నమ్మి ఉరును ఆగం చేసుకోవద్దు . మీ ఓటుతో ఊరును బాగు చేసుకోవాలని అన్నారు. మాయమాటలు నమ్మి ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామాభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాజీపేట వెంకటేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, తాజామాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ అభ్యర్థి రాజి పేట వెంకటేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ బిరాస అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీనరసయ్య, శివంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కట్టుబడి పని చేస్తాం సర్పంచ్ మాధవి కరుణాకర్ గౌడ్



**అక్షరవిజేత,తుర్కపల్లి :** వెంకటాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ 57 ఓట్ల మెజారిటీతో సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ఉపసర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉదయ్ రెడ్డి ఎన్నికయ్యారు.వార్డ్ సభ్యులుగా అక్షిత, నాగరాజు, మహేశ్వరి, లావణ్య, నరసింహులు, అనిల్, శ్రీనాథ్ గారు విజయం సాధించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాధవి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ ఎ "గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా తీసుకొని, ప్రతి ఇంటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాం. వచ్చే ఐదు సంవత్సరాల పాటు గ్రామ ప్రజల సేవలో నిబద్ధతతో పని చేస్తాము" అని తెలిపారు.ఎన్నికైన ఉపసర్పంచ్ ఉదయ్ రెడ్డి కూడా గ్రామ సమగ్రాభివృద్ధి కోసం తమ సేవలను అంకితం చేయనున్నట్టు ప్రకటించారు.

# క్యాద్గిరా గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థికి జైపాల్ రెడ్డి,శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి




**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలోని పట్టణం మాజీ, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులకు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో వారి ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బషీరాబాద్ మండల పరిధిలోని క్యాద్గిర గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నుకోబడిన జైపాల్ రెడ్డికి, ఉపసర్పంచ్ ఖాసిం పాషా ను, వార్డు సభ్యులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య, నవాజ్ రెడ్డి, మల్ రెడ్డి, బంటు రాజు సాయప్ప, సూర్యకాంత్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అక్షర విజేత



# కెరెల్లి గ్రామం అభివృద్ధి లక్ష్యం

ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

పాలకురాలిగా కాదు మీ ఇంటి సేవకురాలిగా వస్తున్న

పదవి కోసం కాకుండా మన ఊరి ప్రగతి కోసం వస్తున్న

నా బలం నా బలగం మీ నమ్మకమే నా లక్ష్యం

అధికారం చెలాయించడానికి కాదు ఆప్యాయత అనురాగాలు పొందడానికి వస్తున్న

కెరెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి అంపల్లి పద్మమ్మ రాములు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కెరల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి అంపల్లి పద్మమ్మ రాములు స్పష్టం చేశారు. ఓటరు దేవుళ్ళు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ధరరు మండల పరిధిలోగల కెరల్లి గ్రామంలో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటరు మహాశయులను విజ్ఞప్తి చేశారు. నేను పాలకురాలిగా కాకుండా మీ ఇంటి సేవకురాలిగా వస్తున్నానని స్పష్టం చేశారు. నేను పదవి కోసం రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆమె తెలిపారు. నా బలం నా బలగం మీ నమ్మకమే నా లక్ష్యం అని ఆమె సవినయంగా విజ్ఞప్తి చేశారు. అధికారం చలాయించడానికి నేను రావడం లేదని మీ ఆత్మీయత అనురాగాలు పొందడానికి వస్తున్నానని ఆమె అన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణమును ప్రారంభించిన చామకూరి



**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ లోని సాయి నగర్ లో 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి సిసి రోడ్డు నిర్మాణమును ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ.ఈ యాకుబ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్, కాంట్రాక్టర్ పాలకుర్తి కృష్ణ, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## చివరి రోజు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం రూరల్:-** ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామం లో సిపిఎం,జనసేనా పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా మరియు వార్డ్ మెంబెర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ చివరి రోజు గడప గడపకి ప్రచారం లో పాల్గొని తమ యొక్క విలువైన ఓటు ను కత్తెర గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి ఇందిరమ్మ రాజ్యం లో ప్రజా పాలన లా గ్రామ అభివృద్ధి కి బాటలు వేయాలని ఓటర్లను కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా, వార్డ్ మెంబెర్ అభ్యర్థులు,పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారి,గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ సిపిఎం నాయకులు, జనసేన నాయకులు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుండె నెమ్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

పదవి కాంక్షతో రావట్లేదు ఊరి అభివృద్ధి కోసం వస్తున్న

గుండె నెమ్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మోహన్ రెడ్డి



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని గుండె నెమ్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ, కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నేను పదవి కోసం రావడం లేదని మన ఊరి ప్రగతి కోసం వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. అధికారం చలాయించడానికి రావడం లేదని మీ ఇంటి సేవకునిగా పనిచేయడానికి వస్తున్నానన్నారు. గ్రామాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు రాత్రింబవళ్లు కష్టపడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో సిసి రోడ్డుల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, అర్హులకు నూతన రేషన్ కార్డులు అందిస్తానని, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లను ఇప్పిస్తానని పేర్కొన్నారు. నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గెలిపించాలని గ్రామ ప్రజలకు తెలిపారు.

## జీవన్గి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థికి రామని బసప్ప ,శుభాకాంక్షలు తెలిపిన

మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలోని పట్టణం మాజీ, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల కు మాజీ, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బషీరాబాద్ మండల పరిధిలోనిజీవన్గి గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నుకోబడిన రామని బసప్ప కు, ఉపసర్పంచ్ వార్డు సభ్యులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల మునేందర్ రెడ్డి, పట్లోళ్ల వీరారెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, దేశ్ముఖ్ సోమశేఖర్ రెడ్డి పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి పట్లోళ్ల , ఏదుల,మల్ రెడ్డి, భాకరాప్ మాధవరెడ్డి, బొమ్మన్ పాటి శేఖర్, సోమ్ శెట్టి జగ్గు, తలారి మునెప్ప, రెడ్డి, దస్తయ్య గౌడ్ భీమప్ప, గ్రామ పెద్దలు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

అధికార పార్టీ అభ్యర్థులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని పలు గ్రామాలలో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని శాంతాపూర్, రాజాపూర్, పెద్ద దడ్గి, చిన్న దడ్గి, బంద రెంజల్, గుండె నెమ్లి, వాజిద్ నగర్, పెద్దదేవాడ, సిర్ సముందర్, పెద్ద తక్కడుపల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉంటే అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా జరిగేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు రుణమాఫీ రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పేదల ఇళ్లలో వెలుగులు నింపిందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

## అంతారం గ్రామ అభివృద్ధి కోసం బ్యాట్ ఓటుకి - ఈగ సాయికిరణ్ రెడ్డి

మద్దతుగా భీమ్ భరత్ పాల్గొన్నారు

యువత ఁ ఉపాధి అవకాశాల శక్తి

విద్య ఁ హెల్ప్ ఫండ్ పేద విద్యార్థులకు మద్దతు

ఆరోగ్యం ఉచిత వైద్య సేవలు ఁ హెల్త్ క్యాంపులు

ఫంక్షన్ హాల్ సామాజిక కార్యక్రమాల కోసం 400 కెపాసిటీ

పేదల రక్షణ ఇన్సూరెన్స్ ఁ అత్యవసర సాయం

వ్యవసాయం రహదారులు, చెరువులు ఁ నక్షత్రబట్టలు

యువత ఁ మహిళల సాధికారత స్కిల్ డెవలప్మెంట్ ఁ స్వయం ఉపాధి

భద్రతా చర్యలు - జజుఎ ఁ పహారా వ్యవస్థ

అంతారం గ్రామానికి పూర్తి అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, యువత %ఁ% మహిళల సాధికారత కోసం సమగ్ర పథకాలు అమలు చేస్తాం. పేదలకు భద్రతా, ఆర్థిక సహాయం, రైతులకు వ్యవసాయ సహాయం హామీ.







**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలం అంతారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి ఈగ సాయికిరణ్ రెడ్డి తమ ప్రచారంలో అనూహ్యమైన దూకుడు ప్రదర్శిస్తున్నారు. గ్రామాన్ని పూర్తిగా మోడ్రన్ విలేజ్‌గా మార్చాలన్న ఆయన లక్ష్యం ప్రజల్లో భారీ నమ్మకాన్ని పెంచింది. ఆయన ప్రకటించిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, రహదారులు, లైట్లు, తాగునీరు, డ్రైనేజీ, శానిటేషన్ వంటి అన్ని మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతంగా పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. విద్యలో వెనుకబడిన పేద విద్యార్థుల కోసం ఉచిత విద్య, కోచింగ్ సదుపాయాలు, ఉన్నత విద్య కోసం హెల్ప్ ఫండ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ఉచిత వైద్య సేవలు, నెలనెలా ఆరోగ్య శిబిరాలు, అత్యవసర అంబులెన్స్ సదుపాయాలు, ఆధునిక అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం ద్వారా ఆరోగ్య రంగంలో గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు అందించేలా యూత్ బిజినెస్ స్కీమ్‌లు, స్వయం ఉపాధి రుణాలు, ట్రైనింగ్ సదుపాయాలను ఏర్పాటు చేసి గ్రామానికి ఆధునిక ఉపాధి కేంద్రాలను తీసుకురానున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల కోసం పెద్ద స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడానికి 400 మంది సామర్థ్యంతో అత్యాధునిక ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడతానని ఆయన స్పష్టం చేశారు. ఈగ సాయికిరణ్ రెడ్డి కేవలం అభివృద్ధి హామీలకే పరిమితం కాకుండా, సామాజిక భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. పేద కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలవడానికి అంత్యక్రియల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పాలసీ, మరణించిన సందర్భంలో కుటుంబానికి అవసరమైన అన్ని ఖర్చులకు సహాయం అందిస్తా అని ప్రకటించారు. అదనంగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రతి పేద కుటుంబానికి ?10,000 తక్షణ ఆర్థిక సహాయం అందించే ప్రత్యేక పేదల రక్షణ ఫండ్‌ను ఏర్పాటు చేస్తానని ప్రకటించడంతో ప్రజల్లో భారీ స్పందన వచ్చింది. వ్యవసాయ రంగంలో రైతులకు ప్రత్యేక సహాయం అందించేందుకు పంటపొలాలకు రహదారులు, చెరువుల పునరుద్ధరణ, బోర్ల మరమ్మత్తు, సాగునీటి సరఫరా బలోపేతం వంటి పలు కార్యక్రమాలను ప్రకటించారు. రైతుల భూముల స్పష్టమైన రికార్డుల కోసం వ్యవసాయ నక్షత్రబట్టలు (పొలాల మ్యాపింగ్) అందించే సేవలు ప్రారంభిస్తానని తెలిపారు. ఈ సమగ్ర అభివృద్ధి అజెండాతో అంతారం గ్రామంలో "బ్యాట్‌కి ఓటు %-% అభివృద్ధి కోసం మాకు సరైన నాయకుడు" అన్న నినాదం వినిపిస్తోంది. మొత్తం గ్రామ అవసరాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రజలు "బ్యాట్‌కి ఓటే అభివృద్ధికి ఓటు" అంటూ సాయికిరణ్ రెడ్డికి పూర్తి మద్దతు తెలుపుతున్నారు.

## గుడిహత్నూర్‌లో యువ నాయకుడు నైతం గణేష్ ప్రచారానికి ప్రజల భారీ స్పందన

సర్పంచ్ రేసులో నైతం గణేష్ లేడీ పర్స్ గుర్తుకు ప్రజల మద్దతు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం, నైతం గణేష్ ప్రచారం ఊపందింది.





**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈసారి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న యువ నాయకుడు నైతం గణేష్ ప్రజల్లో విస్తృత ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికై కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న గణేష్‌కు స్థానికులు మంచి స్పందన ఇస్తున్నారు. ప్రచారంలో మాట్లాడుతూ నైతం గణేష్ మన గ్రామంలో ఉన్న తాగునీటి సమస్య, రోడ్ల బాగోగులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, అభివృద్ధి పనులు అన్నీ పెండింగ్ లోనే ఉన్నాయి. ఇవన్నీ పరిష్కరించడానికి బాధ్యతతో పనిచేసే యువ నాయకుడు కావాలి. మీ ఒక్క ఓటు గ్రామ అభివృద్ధి దిశగా పెద్ద నిర్ణయమవుతుంది అని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల ఇళ్లకు గడప గడపకు వెళ్లి పెద్దలు, యువత, మహిళలతో మాట్లాడిన గణేష్, గ్రామ అభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను అందించారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహం, పథకాల సద్వినియోగం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు, పెద్దలు, యువత, సంఘాల ప్రతినిధులు ఆయన ప్రచారానికి పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు ప్రకటించారు. ఈసారి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకుడిగా నైతం గణేష్ విజయం సాధించాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చివరిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ నైతం గణేష్ లేడీ పర్సు గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేయండి. అభివృద్ధికి తోడ్పడండి. నన్ను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించండి అని కోరారు.

## బ్యాట్ ఓటుతో బోడంపహాడ్‌లో కమలమ్మ గెలుపు

యువత ఉపాధి అవకాశాల శక్తి

విద్య హెల్ప్ ఫండ్ పేద విద్యార్థులకు మద్దతు

ఆరోగ్యం ఉచిత వైద్య సేవలు హెల్త్ క్యాంపులు

పేదల రక్షణ ఇన్సూరెన్స్ అత్యవసర సాయ%శీ

వ్యవసాయం రహదారులు, చెరువులు నక్షత్రబట్టలు

యువత మహిళల సాధికారత స్కిల్ డెవలప్మెంట్ స్వయం ఉపాధి





**అక్షర విజేత షాబాద్ :** బోడంపహాడ్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో, బ్యాట్ గుర్తు సర్పంచ్ అభ్యర్థి కమలమ్మ చెన్నయ్య చివరి ర్యాలీలో శక్తివంతమైన ప్రసంగంతో ప్రజలను ఆకట్టుకున్నారు. అభ్యర్థి కమలమ్మ చెన్నయ్య "మీ ఓటే నా గెలుపు, మీ ఆశీర్వాదమే మా బలం" అని ఉత్సాహంగా విజ్ఞప్తి చేశారు. కమలమ్మ చెన్నయ్య చెప్పారు, తాము గెలిస్తే పారదర్శక పాలన, ప్రజల అభివృద్ధిని ముందుగా ఉంచే విధానాలు, గ్రామ నిధుల వినియోగంలో సమగ్ర సవరణను అందిస్తామని హామీ ఇచ్చారు. అభ్యర్థి ప్రకారం, గ్రామంలో విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, చిన్నపిల్లల పోషణ, వృద్ధులకు వైద్య సహాయం వంటి సమగ్ర కార్యక్రమాలను అమలు చేస్తారు. అవసర సందర్భాల్లో పేదల కోసం ఆర్థిక %ఁ% భద్రతా సహాయం, మహిళల సాధికారత, యువతకు ఉద్యోగావకాశాల వృద్ధి వంటి ప్రణాళికలను కూడా నేరుగా అమలు చేస్తామని తెలిపారు. ర్యాలీలో ప్రజల భారీ హాజరుతో, కమలమ్మ చెన్నయ్య గెలుపుపై గ్రామంలో ధీమా మరింత పెరిగింది. ప్రజలను, తమ అమూల్య ఓటును బ్యాట్ గుర్తుకు మద్దతుగా వేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయమని ఆయన పిలుపునిచ్చారు.

## గడ్డిపల్లి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తా

మేకల స్రవంతి శోభన్ బాబు



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మేకల స్రవంతి శోభన్ బాబు ప్రజల మద్దతు కోరారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ, గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ, గడ్డిపల్లి, ఎర్రకుంట, రాఘవాపురం గ్రామాల్లో ఉన్న డ్రైనేజీ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని తెలిపారు. గడ్డిపల్లి ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపట్టి, గ్రామంలో సీసీ రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ప్రతి వీధి స్తంభానికి లైట్లు ఏర్పాటు చేయడం, యువత కోసం పబ్లిక్ జిమ్ నిర్మాణం, గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటు, దోమల సమస్య నివారణ కోసం బ్లోర్‌తో మందు పిచికారీలు నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామ ప్రజల సూచనలను ఆధారంగా చేసుకుని సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయమని, గడ్డిపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని శోభన్ బాబు హామీ ఇచ్చారు. తమ అభ్యర్థిత్వానికి ప్రజలు మద్దతు తెలుపుతూ రెండవ నెంబర్ కత్తెర గుర్తుపై తమ అమూల్య ఓటును వేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.

# గంగ్వార్ గ్రామానికి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థికి పట్లోళ్ల సునీత రంగారెడ్డి,అభినందనలు తెలిపిన

## మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలోని మాజీ, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించిన సర్పంచుల కు మాజీ, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బషీరాబాద్ మండల పరిధిలోని గంగ్వార్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నుకోబడిన పట్లోళ్ల సునీత రంగారెడ్డి కు, ఉపసర్పంచ్ లక్ష్మీ అంజిలప్ప మరియు వార్డు సభ్యులను శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె భీమ్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కే గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పట్లోళ్ల సునీత రంగారెడ్డి సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ సేవకై కట్టుబడి తెలిపారు.గ్రామ ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు

## ఈ ఆహారాలను రోజూ తింటే చాలు

# మీ ఎముకలు ఉక్కులా మారుతాయి



పూర్వం మన పెద్దలు క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాలను తినేవారు. అందుకనే వారు వయస్సు మీద పడినప్పటికీ దృఢంగా ఉండేవారు. ఎంతో కష్టమైన పనులను సైతం వృద్ధాప్యంలో అవలీలగా చేసేవారు. అయితే శారీరకంగా దృఢంగా ఉండేందుకు కావల్సిన మినరల్స్‌లో క్యాల్షియం కూడా ఒకటి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంలో క్యాల్షియం ఎంతో ముఖ్య పాత్రను పోషిస్తుంది. కనుక క్యాల్షియం ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాలి. ఈ ఆహారాల వల్ల మనకు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. క్యాల్షియం ఉండే ఆహారాలను రోజూ తీసుకోవడంతోపాటు విటమిన్ డి కూడా అందేలా చూసుకోవాలి. దీంతో మన శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి.

**అంజీర్ పండ్లు..**

క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాల్లో అంజీర్ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు మార్కెట్‌లో డ్రై ఫ్రూట్స్ రూపంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లను రోజూ రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. రోజుకు ఒక కప్పు అంజీర్ పండ్లను తింటే సుమారుగా 121 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం పొందవచ్చు. అలాగే ఈ పండ్లలో ఉండే పొటాషియం హైబీపీని నియంత్రిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంజీర్ పండ్లలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది అధిక బరువును తగ్గించడంతోపాటు జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకాన్ని తగ్గిస్తుంది. అంజీర్ పండ్లలో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచ బయట పడవచ్చు.

**నారింజ పండ్లు..**

ఒక పెద్ద నారింజ పండును తినడం వల్ల మనకు సుమారుగా 74 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంద. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ పండ్లను తినడం వల్ల విటమిన్ డి ని కూడా పొందవచ్చు. దీంతో శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. అలాగే సార్‌డైన్ అనే చేపలను 120 గ్రాముల మేర తింటే దాదాపుగా 351 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. వీటి ద్వారా విటమిన్ బి12 ను కూడా పొందవచ్చు. ఇది మెదడు, నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.

**బెండకాయలు, బాదంపప్పు..**

బెండకాయల్లోనూ క్యాల్షియం సమృద్ధిగానే ఉంటుంది. ఒక కప్పు బెండకాయలను తింటే సుమారుగా 82 మిల్లీగ్రాముల మేర క్యాల్షియంను పొందవచ్చు. అలాగే బెండకాయల ద్వారా మనకు విటమిన్ బి6, ఫోలేట్ లభిస్తాయి. ఆరోగ్యానికి బాదంపప్పు కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ 30 గ్రాముల మేర బాదంపప్పును తింటే సుమారుగా 75 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. బాదంపప్పును రాత్రిపూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పొట్టు తీసి బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. దీంతో క్యాల్షియంను సమృద్ధిగా పొందవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి.

# వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ స్టాక్స్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,036.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా పడిపోయింది. తిరిగి కోలుకొని చివరకు లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 80,630.53 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 81,245.39 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 110.58 పాయింట్ల లాభంతో 80,956.33 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 24,467.45 వద్ద ముగిసింది. ట్రేండింగ్‌లో దాదాపు 2,307 షేర్లు పురోగమించగా, 1,507 షేర్లు పతనమయ్యాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో ఆటో, ఎఫ్‌ఎంసీసీ ఒక్కొక్కటి 0.7శాతం క్షీణించగా..

# ఉప సర్పంచ్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుల్ల శ్రీనివాస్







**అక్షర విజేత కమలాపూర్:** కమలాపూర్ గ్రామపంచాయతీ లో మొత్తం 16 వార్డులకు గాను ఎనిమిది వార్డులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు చేసుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన అభ్యర్థులకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈసందర్భంగా కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ఝున్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ కమలాపూర్ మండలం స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో మా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరు గురు సర్పంచ్ లు మరియు అధికసంఖ్యలో వార్డు మెంబెర్స్ గెలుపొందడం జరిగింది రానున్న రోజుల్లో కమలాపూర్ మండల పరిషత్ ఎన్నికలలో అన్ని స్థానలు కాంగ్రెస్ పార్టీనై గెలుపొందుతుంది ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కమలాపూర్ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నాము ప్రజల మమల్ని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాల్లో రానున్న రోజుల్లో జరిగే ఎటువంటి ఎలక్షన్లు ప్రజలు మమల్ని ఆశీర్వదిస్తారని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా కమలాపూర్ గ్రామ పంచాయితీ ఉపసర్పంచిగా ఎన్నికైనటువంటి పుల్ల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కమలాపూర్ గ్రామం లో జరిగినటువంటి స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో 16 వార్డు మెంబర్ల గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు అభ్యర్థుల నుండి 8 స్థానాలు కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు విజయం చేకూరడం జరిగింది నాకు ఉపసర్పంచిగా అవకాశం ఇచ్చిన వార్డు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు మంత్రి శ్రీధర్ బాబు గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎక్స్ ఎం పి పి మాట్ల రమేష్ మాజీ ఎంపిటిసి డాక్టర్ మౌటం కుమారస్వామి మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు శనిగరపు రమేష్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేరాల రోహిత్ వంశీధర్ రావు .మౌటం రమేష్ పుల్ల శోభన్. గంధసిరి అనిల్ పుల్ల ఐలయ్య గాంధసిరి పల్లవి మౌటం నాగరాజు జన్ను స్వప్న sk సఫియా

# ప్రజలే నా బలం అభివృద్ధి నా లక్ష్యం



నరేడ్లగూడాలోబర్క మమతా బాలరాజ్ ప్రచార హెూరు



**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలం నరేడ్లగూడా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బర్క మమతా బాలరాజ్ గారు ఎన్నికల బరిలోకి దిగి, గ్రామంలో నూతన చైతన్యాన్ని తీసుకువచ్చారు. వెనుకబడిన కులాల నుంచి వచ్చిన ఈమె, కేవలం హామీలు ఇవ్వకుండా, పనితీరు ద్వారా మార్పును స్పష్టంగా చూపిస్తున్నారు. ఆచరణలో నాయకత్వం మొదటిసారి నామినేషన్ వేసిన మమతా బాలరాజ్, ప్రచారంలో భాగంగానే గ్రామంలో డంబార్ రోడ్ నిర్మాణాన్ని ప్రత్యక్షంగా చేపట్టి, పర్యవేక్షించడం ద్వారా గ్రామ అభివృద్ధికి తన నిబద్ధతను చాటుకున్నారు. “ఆమె పనితీరు ద్వారా ప్రతి వ్యక్తికి మార్పు స్పష్టంగా కనిపిస్తుంది” అని స్థానికులు చెబుతున్నారు దృఢ సంకల్పం: గ్రామంలోని ఎన్నేళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపే శక్తివంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి: ప్రధాన రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ బలపరచడం, పారిశుధ్యం, చెత్త నిర్వహణ, విద్యాసంస్థలకు ఆధునిక వసతులు వంటి అంశాలపై స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేశారు. సమగ్ర సంక్షేమం %-% ప్రతిజ్ఞలు మమతా బాలరాజ్ గారు ‘ప్రతి ఇంటికి సేవ %-% ప్రతి కుటుంబానికి భవిష్యత్తు’ అనే నినాదంతో సమగ్ర మార్పుకు ప్రతిజ్ఞ చేశారు: హామీల విభాగంప్రధాన లక్ష్యాలు ఆరోగ్యం24/7 ప్రాథమిక ఆరోగ్య సేవలు, అత్యవసర అంబులెన్స్ సర్వీస్, ఇంటింటికి ఆరోగ్య పరీక్షల హెల్త్ డ్రైవ్. సామాజిక సాధికారత సా వ ా జి క సమానత్వం, వృద్ధులు, వంచితులు, మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు, యువతకు క్రీడా అవకాశాలు, శిక్షణ మరియు ఉద్యోగావకాశాలు. పాలన న్యాయం, పారదర్శక పాలన, అవినీతి వ్యతిరేక పోరాటంలో ఆదర్శంగా నిలవడం. స్థానిక నాయకుల మద్దతు మమతా బాలరాజ్ గారి కార్యక్రమాలకు ముక్కు విశ్వం మాదిగ (బీఆర్ఎస్ సీనియర్ నాయకులు), ముక్కు సంజీవ్ (బీఆర్ఎస్ యువత నేత), ముక్కు రామ్లక్ష్మణ్, ముక్కు లక్ష్మణ్, ముక్కు రవి, ముక్కు దేవయ్య, ముక్కు అంకిత, కవితా, బాలయ్య, గుదురు మధుబాల, భరతమ్మ వంటి స్థానిక నాయకులు భారీగా మద్దతు ప్రకటించారు. మొదటిసారి నామినేషన్ వేసినప్పటికీ, ఆమె దృఢ సంకల్పం మరియు పనితీరు కారణంగా నరేడ్లగూడా గ్రామం మొత్తం ఆమెపై పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉంది.

# సర్పంచులు వార్డు నెంబర్లకు అవగాహన సదస్సు

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధమని ఆర్డీవో శ్రీనివాసులు సిఐ చరమందు రాజు అన్నారు





**అక్షర విజేత గరిడేపల్లి :** గ్రామపంచాయితీ ఎన్నికలు జరగనున్న నేపథంలో మండల పరిధి గ్రామపంచాయతీ ఎన్నికలలో బరిలో ఉన్న సర్పంచి వార్డ్ అభ్యర్థులకు మండల కేంద్రంలో గరిడేపల్లి ఎం.బి.ఆర్ ఫంక్షన్ హాల్లో ఎన్నికల నియమావళి పట్ల, ఖర్చుల నిర్వహణ, ప్రచారము, సమయపాలన అంశాలపై శుక్రవారం రోజున అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సమావేశం నందు ఎన్నికల బరిలో ఉన్న అభర్ధులకు సూచనలు, నియమ నిబంధనలతో కూడిన పుస్తకాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బరిలో నిలిచిన అభ్యర్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని తప్పులు జరగకుండా చూసుకోవాలని సూచించారు, ఎన్నికల నియమాలు పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. పరిమితికి మించి ఖర్చులు పెట్టవద్దని ప్రతి దానిని ఎన్నికల పరిశీలకులు గమనిస్తూ ఉంటారని సూచించిన నిబంధనల ప్రకారం ఖర్చులు పెట్టుకోవాలని కోరారు, సమయపాలన ముఖ్యమని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ఎన్నికల బరిలో అంతా సొంత ఊరు వారి ఉంటారు కాబట్టి వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని ప్రచార సమయంలో ఒకరికొకరు ఎదురుపడి సమస్యలు తెచ్చుకోవద్దని సూచించారు. ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రం వద్ద 200 మీటర్ల పరిధి వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని, ఆంక్షలకు తగినట్లుగా నడుచుకోవాలని అన్నారు. ఫలితాలు అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు,వేడుకలు నిర్వహించకూడదని సూచించారు. బాణాసంచా పేల్చడం, డిజె లు ఉపయోగించడం నిషిద్ధమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్రవంతి ఎంపీడీవో ఆర్ సరోజ ఎస్సై లు చలికంటి నరేష్, రవీందర్, కోటేష్ ఎన్నికల అధికారులు సందీప్, దయాకర్ ఎన్నికల సిబ్బంది పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు ,

# ఇందుర్తి నీ తప్పకుండా మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తాం







## నేను స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటా

## ప్రజలు ప్రలోభాలకు గురికాకండి

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

**అక్షర విజేత: చిగురుమామిడి :** ఇందుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.సర్పంచ్ ఎన్నికలో భాగంగా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చింతపూల నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు అంబేద్కర్ చౌరస్తా నుంచి స్కూల్ చౌరస్తా వరకు బారి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లైన్ లో మాట్లాడుతూ ఇందుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతపూల నరేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇందుర్తి గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. త్వరలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు. చింతపూల నరేందర్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో గ్రామం అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. ఇప్పటికే రెండు కోట్ల నిధులతో గ్రామాన్ని అభివృద్ధి పనులు జరిగాయన్నారు.త్వరలో ఎల్లమ్మ ఆలయం వరకు రోడ్డు నిర్మిస్తామన్నారు.25 పడకల ప్రాథమిక ఆసుపత్రికి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని కూడా ఇందుర్తీలో ఏర్పాటు చేస్తామన్నారు.గ్రామంలో రోడ్లు చాలా వరకు ధ్వంసమై ఉన్నాయని వాటిని మరలా నిర్మిస్తామన్నారు. అవసరమైన చోట డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటో స్టాండ్ నుంచి చింతలపల్లె వరకు అత్యధునాతన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండలంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చామన్నారు. స్థానికంగా ప్రజలకు నేను ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని అన్నారు.కొందరు అభ్యర్థులు దొరల లాగా వ్యవహరిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే తనను కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అవిశ్వాస తీర్మానంలో ఓడిన ఫ్రాన్స్ ప్రధాని వ్యతిరేకంగా 331 మంది ఓటేశారు



పారిస్: ఫ్రాన్స్ ప్రధాని మైఖేల్ బార్నియర్ కు చుక్కెదురైంది. జాతీయ పార్లమెంట్‌లో జరిగిన అవిశ్వాస తీర్మానంలో ఆయన ఓడిపోయారు. దీంతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. అతివాద, వామపక్ష నేతలందరూ బార్నియర్‌కు వ్యతిరేకంగా ఓటేశారు. బడ్జెట్ కేటాయింపులపై మొదలైన రగడ.. ప్రధాని పీఠానికే ఎసరుపెట్టింది. సోషల్ సెక్యూర్టీ బడ్జెట్ ప్లాన్ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 49.3 ద్వారా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అవిశ్వాసంలో ఓడిన ప్రధాని బార్నియర్.. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని నడపనున్నారు. మాజీ ప్రధాని గాబ్రియల్ అటల్ కూడా ఇలాగే తమ ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే. ఆపద్ధర్మ ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించే వీలు ఉండదు. అయితే అధ్యక్షుడు మాక్రన్ కొత్త ప్రధానిని నామినేట్ చేసే అవకాశాలు ఉన్నాయి. దానికి మాత్రం ప్రత్యేకమైన డెడ్‌లైన్ ఏదీ లేదు. 24 గంటల్లో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు అధ్యక్షుడు మాక్రన్ తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్‌లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ లేని కారణంగా.. కొత్త ప్రధాని ఎన్నిక సంక్లిష్టంగానే మారనున్నది. కొత్త ప్రధాని ఎవరు అవుతారన్న దానిపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత సైనిక శాఖ మంత్రి సెబాస్టియన్ లెకోర్న్ పేరు వినిపిస్తున్నది. సెంట్రిస్టు మోడెమ్ పార్టీ నేత ఫ్రాంకోయిస్ బేరౌ పేరు కూడా ప్రస్తావనలో ఉన్నది. వామపక్ష ఎన్ఎఫ్‌పీ కూటమి మాత్రం ఆర్థికవేత్త లూసి కాస్టెట్స్ పేరును ప్రస్తావిస్తున్నది.

## మధ్యతరగతి ప్రజలు కూడా కొనుగోలు చేయొచ్చు..

# మార్కెట్లోకి చీఫెస్ట్ కారు.. ఫీచర్లు చూస్తే స్టన్నింగ్



త్వరలో ప్రముఖ కార్ల సంస్థ నిస్సాన్ మరో కొత్త కారును ఇండియాలో లాంచ్ చేసేందుకు రెడీ అయింది. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా బడ్జెట్ ఫ్రెండ్లీ కారును తెస్తోంది. ఈ నెలలో దీనిని మార్కెట్లోకి తెచ్చేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకుంది. ఈ కార్ ఫీచర్లు ఇవే.. కుటుంబ అవసరాల నిమిత్తం మధ్య తరగతి ప్రజలకు కారు కొనాలనే కోరిక ఉంటుంది. కానీ కారు అంటేనే లక్షల ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. మధ్యతరగతి ప్రజల దగ్గర అంత డబ్బులు ఉండవు. దీంతో కారు ఎందుకులే అని వెనకడుగు వేస్తూ ఉంటారు. అయితే మధ్య తరగతి ప్రజల కోసం ఆటోమొబైల్ కంపెనీలు బడ్జెట్ కార్లను తీసుకొస్తున్నాయి. ఎవరైనా కొనగలిగేలా రూ.5 లక్షల కంటే తక్కువ ధరలో కార్లను లాంచ్ చేస్తున్నాయి. బడ్జెట్ ధరలో వచ్చే ఇలాంటి కార్లకు మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉంటుంది. అందులో భాగంగా ప్రముఖ జపనీస్ ఆటోమొబైల్ తయారీ సంస్థ నిస్సాన్ త్వరలో భారత్‌లో బడ్జెట్ ఫ్రెండ్లీ మోడల్ కారును లాంచ్ చేయనుంది. వీటి వివరాలు తెలుసుకుందాం.

### కాంపాక్ట్

నిస్సాన్ కాంపాక్ట్ ఎంపీవీ కారును ఇండియాలో లాంచ్ చేసేందుకు సిద్ధమైంది. డిసెంబర్ 18న ఈ కారును విడుదల చేసేందుకు ముహూర్తం ఖరారు చేసింది. 7-సీటర్ సామర్థ్యంతో వస్తున్న ఈ కారు ఎంపీవీ రెనాల్ట్ ట్రైబర్ ప్లాట్‌ఫారమ్‌పై అభివృద్ధి చేశారు. దీంతో పాటు ఇందులో అనేక అత్యాధునిక ఫీచర్లను జోడించారు.

### ఫీచర్లు ఇవే

మాడ్యులర్ 3-వరుసల సీటింగ్ లేఅవుట్
వైర్‌లెస్ ఛార్జింగ్ ప్యాడ్, కూల్డ్ సెంటర్ స్టోరేజ్, స్లైడింగ్/రిక్లైనింగ్ సీట్లు
7-అంగుళాల %ఖీ% ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్
ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లే ఫీచర్లతో 8-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్
72 పవర్
3 సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్
5 స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎమ్‌టీ గేర్‌బాక్స్‌తో ఇంజిన్
ఫంక్షనల్ రూఫ్ రెయిల్స్
కొత్త డిజైన్ అల్లాయ్ వీల్స్
ఫ్రంట్ బంపర్‌లో %జ% ఆకారపు యాక్సెంట్

### ధర వివరాలు

ఈ కారు ఎక్స్‌షోరూమ్ ధర రూ.5.76 లక్షలుగా ఉండే అవకాశముంది. గతంలో 7 సీటర్ సామర్థ్యం గల రెనాల్ట్ ట్రైబర్ కారును నిస్సాన్ తీసుకొచ్చింది. దాని ధర తరహాలోనే ఈ కొత్త కారు ఉంటుందని చెబుతున్నారు.

## ఇంట్లో డబ్బులు దాచుకునేవారికి షాకింగ్ న్యూస్.. భారీగా ఫైన్..! ఐటీ శాఖ కొత్త రూల్స్..

మీరు ఇంట్లో డబ్బులు దాచుకుంటున్నారా..? ఎంత దాచుకున్నా ఏం కాదులే అని భావిస్తున్నారా..? ఐటీ శాఖ తీసుకొస్తున్న రూల్స్ మీపై ప్రభావం చూపవచ్చు. మీరు దాచుకున్న డబ్బులకు ఆధారాలు చూపించకపోతే భారీగా జరిమానా కట్టాల్సి వచ్చే అవకాశముంది. ఎలా అంటే.. బ్లాక్ మనీ, అక్రమ నగదును అరికట్టేందుకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ కఠిన నిబంధనలు అమల్లోకి తీసుకురానుంది. నగదు లావాదేవీలపై మరింత నిఘా పెంచనుంది. అక్రమ నగదు పట్టుబడితే భారీగా జరిమానాలు వేసేందుకు సిద్ధమవుతోంది. నగదు బదిలీ, విత్ డ్రాలపై కొన్ని పరిమితులు విధించనుంది. ఈ పరిమితులకు మించి మీరు నగదు లావాదేవీలు జరిపితే ఆటోమేటిక్‌గా ఆదాయపు పన్ను శాఖ కనుసన్నల్లోకి వెళతారు. ఆదాయానికి మించి మీరు లావాదేవీలు జరిపినట్లు నిరూపితమైతే భారీ మొత్తంలో జరిమానా కట్టాల్సి వస్తుంది. త్వరలోనే కొత్త రూల్స్‌ను తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఆదాయపు పన్ను శాఖ నిమగ్నమైంది.

### ఇంట్లో డబ్బులు దాచుకుంటున్నారా..?

ఇంట్లో మీరు పెద్ద మొత్తంలో డబ్బులు దాచుకుంటున్నారా..? మీకు ఆ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయనే ఆధారాలు మీ దగ్గర ఉంచుకోవాలి. ఐటీ అధికారులు సోదాలు నిర్వహించినప్పుడు సరైన ఆధారాలు చూపించకపోతే 84 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. చాలామంది ఇంట్లో లక్షలకు లక్షలు డబ్బులు దాచుకుంటూ ఉంటారు. అవి ఎలా వచ్చాయనే ఆధారాలు దాచిపెట్టుకోవాలి. ఇక ప్రాపర్టీ అమ్మినప్పుడు రూ.20 వేల కంటే ఎక్కువ నగదు పొందితే 100 శాతం జరిమానా పడుతుంది. ఇక ఏదైనా వ్యక్తి నుంచి రోజుకు రూ.2 లక్షల కంటే ఎక్కువ నగదు తీసుకున్నా 100 శాతం ఫైన్ పడే అవకాశం ఉంటుంది.



### రూ.10 లక్షల కంటే ఎక్కువ తీసుకుంటే..?

మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు విత్ డ్రా చేస్తే బ్యాంకుల ద్వారా మీ డీటైల్స్ ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు చేరతాయి. దీంతో ఐటీ శాఖ మీ అకౌంట్‌పై నిఘా ఉంచుతుంది. ఇక ఒకే ఏడాదిలో రూ.10 లక్షల కంటే ఎక్కువ విత్ డ్రా చేస్తే టీడీఎస్ పే చేయాలి. ఇక తరచూ బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో లావాదేవీలు చేస్తున్నా బ్యాంకులు మీ వివరాలు ఐటీ శాఖకు అందజేస్తాయి.

### కొత్త రూల్స్ ఎందుకు..?

ముఖ్యంగా బ్లాక్ మనీని అడ్డుకోవడం ఐటీ శాఖ ప్రధాన ఉద్దేశం. కొంతమంది నగదు రూపంలో బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుకుంటున్నారు. దీనిని అరికట్టడానికి ఈ నిర్ణయాలు ఉపయోగపడతాయని ఐటీ శాఖ చెబుతోంది. ఇక ఈ కఠిన నిర్ణయాల వల్ల నగదు లావాదేవీల్లో పారదర్శకత వస్తుందని చెబుతోంది.

# మీకు శాలరీ అకౌంట్ ఉందా..?

# ఈ బెనిఫిట్స్ తెలిస్తే అస్సలు వదులుకోరు




బ్యాంకులు వివిధ రకాల బ్యాంక్ అకౌంట్లు అందజేస్తూ ఉంటాయి. సేవింగ్, కరెంట్ అకౌంట్ల గురించి మనందరికీ తెలిసిందే. ఇక శాలరీ అకౌంట్ గురించి కూడా మీరు వినే ఉంటారు. ఈ శాలరీ అకౌంట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం. సేవింగ్స్ అకౌంట్స్ గురించి అందరికీ తెలిసే ఉంటుంది. ఇది ఎవరైనా తీసుకోవచ్చు. సేవింగ్స్ అకౌంట్‌లో మనం పొదుపు చేసుకునే డబ్బులపై వార్షిక వడ్డీ చాలా తక్కువగా ఉంటుంది. ఎక్కువమందికి సేవింగ్స్ అకౌంట్ అనేది ఉంటుంది. ఇక కరెంట్ అకౌంట్ కూడా చాలామందికి ఐడియా ఉంటుంది. సేవింగ్స్ అకౌంట్‌లో డిపాజిట్, విత్ డ్రాలపై లిమిట్స్ ఉంటాయి. అదే కరెంట్ అకౌంట్‌లో ఎలాంటి లిమిట్స్ ఉండవు. వ్యాపారస్తులు, కంపెనీలు కరెంట్ అకౌంట్లు తీసుకుంటూ ఉంటాయి. ఇక శాలరీ అకౌంట్ గురించి మీ అందరికీ ఐడియా ఉండే ఉంటుంది. కొత్త ఉద్యోగంలో చేరినప్పుడు కంపెనీలు తమ ఉద్యోగులకు బ్యాంకులచే శాలరీ అకౌంట్ మంజూరు చేయిస్తాయి. ఈ అకౌంట్‌లోనే ఉద్యోగులకు జీతాలు జమ చేస్తాయి. ఈ శాలరీ అకౌంట్ ఉన్న ఖాతాదారులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

### ఉచిత సేవలు

సేవింగ్స్ అకౌంట్ ఉన్నవారు తమ ఖాతాలో మినిమం అమౌంట్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది. లేకపోతే బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయి. అదే శాలరీ అకౌంట్ ఉన్నవారు తమ అకౌంట్ జీరో బ్యాలెన్స్ మెయింటైన్ చేసినా ఎలాంటి జరిమానాలు పడవు. ఇక ఈ అకౌంట్ ఉన్నవారికి ఓవర్ డ్రాఫ్ట్ ఫెసిలిటీ కూడా బ్యాంకులు కల్పిస్తున్నాయి. మీకు అత్యవసరంగా డబ్బులు అవసరమైనప్పుడు ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా డబ్బులు తీసుకోవచ్చు.

### లోన్లపై తక్కువ వడ్డీ

ఇక శాలరీ అకౌంట్లపై తక్కువ వడ్డీకే బ్యాంకులు లోన్లు మంజూరు చేస్తాయి. హోమ్ లోన్స్, పర్సనల్ లోన్లను తక్కువ వడ్డీకే అందిస్తాయి. ఇక ఎలాంటి వార్షిక ఫీజులు లేకుండా శాలరీ అకౌంట్ ఉన్నవారికి ఉచిత క్రెడిట్ కార్డులను బ్యాంకులు ఆఫర్ చేస్తాయి. ఇక ఆన్‌లైన్ లావాదేవీలు, డైనింగ్‌పై రివార్డ్ పాయింట్లు, క్యాష్ బ్యాక్, డిస్కౌంట్లు కూడా ఎక్కువగా అందిస్తాయి.

### ఉచిత లావాదేవీలు

శాలరీ అకౌంట్ ఉన్నవారు ఉచితంగా డిజిటల్ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్ ట్రాన్సాక్షన్లపై ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఇక ఏటీఎం లావాదేవీలపై కూడా ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఇక ఈ అకౌంట్ ఉన్నవారికి యాక్సిడెంట్ డెత్, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలు బ్యాంకులు కల్పిస్తున్నాయి. మీరు సేవింగ్స్ అకౌంట్‌ను శాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు. మీరు కొత్తగా ఉద్యోగంలో చేరినప్పుడు మీ సేవింగ్స్ అకౌంట్‌లో శాలరీ పడేలా చేసుకోవాలి. కొద్ది రోజుల తర్వాత మీ బ్యాంక్ ఆన్లైన్ వెబ్‌సైట్ లేదా యాప్‌లోకి వెళ్లి శాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు.

## గుడ్‌న్యూస్.. కేవలం రూ.300లకే గ్యాస్ సిలిండర్..

## ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం!



గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు రోజువారీ వంట కోసం సబ్సిడీ సిలిండర్లపై ఆధారపడటం వల్ల ఈ ప్రకటన వారికి ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇంకా విడుదల తేదీని ప్రకటించనప్పటికీ, దీనిని సజావుగా అమలు చేయడానికి.. ద్రవ్యోల్బణం కారణంగా ఈ రాష్ట్రం తన రాష్ట్ర ప్రజలకు శుభవార్త అందించింది. కేవలం రూ.300 గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ డిసెంబర్ 2న ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే దీనిపై మరిన్ని విధివిధానాలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రయోజనాన్ని త్వరగా అందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ నిర్ణయంతో పేద ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగనుంది. రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు సిలిండర్‌కు రూ.300 చొప్పున వంట గ్యాస్ త్వరలో అందిస్తామని అన్నారు. అలాగే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (%ఖీఖీ%) కింద లబ్ధిదారులకు సిలిండర్లపై రూ.250 సబ్సిడీని అందిస్తున్నారు. తక్కువ ఆదాయ కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ప్రారంభించిన ఈ చొరవలో ఒరునోడోయ్ పథకం, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు ఎల్‌పీజీ సిలిండర్లపై ఈ సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు.

### త్వరలో, సిలిండర్లపై రూ.250 సబ్సిడీ లభిస్తుంది.

రూ. 300 కు వంట గ్యాస్ అస్సాంలోని లక్షలాది కుటుంబాలకు కల మాత్రమే కాదు, త్వరలో అది సాకారం కానుందని సీఎం శర్మ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అస్సాంలోని ఒరునోడోయ్ కుటుంబాలు ప్రధాన మంత్రి ఉజ్వల లబ్ధిదారులు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వారి %ల్హా+% సిలిండర్లపై రూ. 250 సబ్సిడీని కూడా పొందుతారని, ఇది వారి కుటుంబ సభ్యుల జీవితాలను సులభతరం చేస్తుందని అన్నారు.

### ఈ ప్లాన్ వల్ల మీరు ఎలా ప్రయోజనం పొందుతారు?

అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. సబ్సిడీ నేరుగా లబ్ధిదారులకు అందిస్తారు. ఇది %ఖీఖీ% కింద కేంద్ర ప్రభుత్వం నుండి ప్రస్తుతం అందుతున్న సహాయాన్ని మరింత పెంచుతుంది. ఈ చర్య ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలలోని పెద్ద విభాగానికి, ముఖ్యంగా ఒరునోడోయ్, రెండింటిలోనూ లబ్ధిదారుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న మహిళలకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు. అస్సాంలోని ప్రధాన సంక్షేమ కార్యక్రమాలలో ఒకటైన ఒరునోడోయ్ పథకం. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రతి నెలా అవసరమైన ఖర్చులను తీర్చడానికి నగదు సహాయం అందిస్తుంది. ఈ పథకంలో %ల్హా+% సబ్సిడీని చేర్చడం ద్వారా, పెరుగుతున్న గృహ ఖర్చులను మరింత తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు రోజువారీ వంట కోసం సబ్సిడీ సిలిండర్లపై ఆధారపడటం వల్ల ఈ ప్రకటన వారికి ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇంకా విడుదల తేదీని ప్రకటించనప్పటికీ, దీనిని సజావుగా అమలు చేయడానికి విధివిధానాలను ఖరారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. %ల్హా+% పంపిణీదారులకు సబ్సిడీ వ్యవస్థ గురించి పూర్తి సమాచారం అందిస్తామని, అలాగే సాంఘిక సంక్షేమ శాఖ, ఆహార, పౌర సరఫరాల శాఖ లబ్ధిదారులను గుర్తించడంలో, సబ్సిడీని పంపిణీ చేయడంలో కలిసి పనిచేస్తాయని భావిస్తున్నారు. ఈ చొరవతో స్థానిక స్థాయిలో సబ్సిడీని పెంచడం ద్వారా గ్యాస్ ధరలలో హెచ్చుతగ్గుల నుండి ప్రజలను రక్షించడానికి ప్రయత్నిస్తున్న రాష్ట్రాల జాబితాలో అస్సాం చేరింది.

## మీరు UPI వాడుతున్నారా? ఇలా చేశారంటే మీ పని అంతే.. ఇవి గుర్తించుకోండి!




మీరు యూపీఐ వాడుతున్నారా? అయితే ఈ విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇలా చేశారంటే మీరు దారుణంగా మోసపోతారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చుల్లోకి మీ బ్యాంకు అకౌంట్‌ను ఖాళీ చేసేస్తారు. అందుకే యూపీఐ మోసం జరుగకుండా ఉండాలంటే ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని టెక్ నిపుణులు సూచిస్తున్నారు.. ఇప్పుడు దేశంలో గతంలో ఎన్నడూ లేనంతగా మోసం జరుగుతోంది. మోసగాళ్ళు చాలా మంది ఖాతాల నుండి లక్షల రూపాయలు దొంగిలిస్తున్నారు. మీరు ప్రమాదాన్ని తగ్గించుకోవాలనుకుంటే మీ %ఖా×% ఖాతాను మీ పొదుపు ఖాతా నుండి వేరు చేయండి. అంటే %ఖా×% లింక్ చేయబడిన ఖాతాలో పరిమిత బ్యాలెన్స్ మాత్రమే ఉంచండి. చాలా బ్యాంకులు యాప్‌లో లావాదేవీ పరిమితులను నిర్ణయించే అవకాశాన్ని అందిస్తున్నాయి. ఇది సెట్ చేసిన తర్వాత మోసం జరిగినప్పుడు నష్టాలు తగ్గుతాయి. అలాగే డబ్బు సురక్షితంగా ఉంటుంది. అతిపెద్ద బలం దాని వేగం. కానీ ఇక్కడే ప్రజలు తప్పులు చేస్తారు. డబ్బు పంపే ముందు పేరును ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయడం అలవాటు చేసుకోండి. %ఖౌ=% కోడ్‌ను స్కాన్ చేస్తున్నప్పుడు స్క్రీన్‌పై కనిపించే సందేశాన్ని చదవండి. మోసగాళ్ళు ఎల్లప్పుడూ త్వరగా చర్య తీసుకోవాలని కోరుకుంటారు. అందుకే మీరు తక్షణ చర్య తీసుకోవాలని ఒత్తిడి చేసే సందేశాన్ని అందుకుంటే దానిని జాగ్రత్తగా పరిశీలించండి. వెంటనే చెల్లించవద్దు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా వృద్ధ తల్లిదండ్రుల డిజిటల్ మోసాలకు సులభంగా గురవుతారు. వారికి తక్కువ లావాదేవీ పరిమితులను నిర్ణయించండి. వాటిని ధృవీకరించకుండా ఎటువంటి చెల్లింపు అభ్యర్థనలు చేయవద్దని చెప్పండి. యాప్‌లో ఉపయోగించని బ్యాంకింగ్ ఫీచర్లను నిలిపివేయడం ద్వారా కూడా మీరు ప్రమాదాన్ని తగ్గించవచ్చు. విశ్వసనీయ వ్యక్తులకు కూడా మీ %ఖా×% పిన్ ఇవ్వకండి. కొన్నిసార్లు ప్రజలు తమ ఫోన్‌లను దుకాణాలు, కేఫ్‌లు లేదా ఏదైనా బహిరంగ ప్రదేశానికి మరమ్మతు చేయడానికి ఇచ్చేటప్పుడు నష్టపోయే ప్రమాదం ఉండటం ఉన్నారు నిపుణులు. ఒకసారి పిన్ లీక్ అయిన తర్వాత మొత్తం బ్యాంక్ ఖాతా ఖాళీ కావడానికి ఎక్కువ సమయం పట్టదు. కొన్ని సెకన్లలోనే మీ ఖాతా నుంచి డబ్బులు మాయం అవుతాయి. అందుకే జాగ్రత్తగా ఉండటం మంచిదంటున్నారు. ఏదైనా యాప్ లేదా వెబ్‌సైట్‌లో మీ పిన్‌ను నమోదు చేసేటప్పుడు మీ చుట్టూ ఉన్న భద్రత గురించి జాగ్రత్తగా ఉండండి. ఏదైనా అనుమానాస్పద లింక్‌పై క్లిక్ చేయడం వల్ల మాల్వేర్ ఇన్‌స్టాల్ కావచ్చు. ఇది మీ ఆర్థిక డేటా మొత్తాన్ని దొంగిలించవచ్చు. అందుకే ఏదైనా లింక్‌పై క్లిక్ చేసే ముందు మూలాన్ని ధృవీకరించండి.



# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు!

సంక్రాంతికి దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. సాధారణంగా హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు (విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, విజయవాడ) అలాగే ప్రయాణికులకు.. సంక్రాంతికి దక్షిణ మధ్య రైల్వే (%ఐఱ=%) ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. సాధారణంగా హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు (విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, విజయవాడ) ఈ రైళ్లు ఉంటాయి. అయితే వీటి షెడ్యూల్, బుకింగ్స్ పండుగకు దగ్గరలో (జనవరి మొదటి వారంలో) ప్రకటిస్తుంటారు. ఈ ప్రత్యేక రైళ్లు గుడివాడ, విజయవాడ, ఖమ్మం, డోర్నకల్‌లో ఆగుతాయి. అలాగే మహబూబాబాద్, వరంగల్, జమ్మికుంట, పెద్దపల్లి, కరీంనగర్, లింగంపేట్ జగిత్యాల్, మెట్పల్లి, ఆర్మూర్, నిజామాబాద్, బాసర్, ధర్మాబాద్, ముదేడ్, నాందేడ్, పూర్ణ, పర్భని, మన్వత్ రోడ్, పార్టూర్, జాల్నా, ఛ సంభాజీనగర్, లాసూర్, రోటేగావ్, నాగర్‌సోల్, మన్మాడ్, భుసావల్, ఖాండ్వా, ఇటార్సి, భోపాల్, ఉజ్జయిని తదితర స్టేషన్లలో స్టాప్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

పొడిగించిన ప్రత్యేక రైళ్ల వివరాలు:

రైలు నంబర్ 07041 సికింద్రాబాద్- అనకాపల్లి %-% 2026 జనవరి ఆదివారాల్లో అంటే 4వ తేదీ, 11,18 తేదీల్లో ఈ ప్రత్యేక రైలును నడపనున్నారు.
రైలు నంబర్ 07042 అనకాపల్లి- సికింద్రాబాద్- సోమవారాలు జనవరి 5,12,19 తేదీల్లో నడుస్తుంది.

# ఆటకే అందం తెచ్చిన ఆటగాడు మెస్సీ.. ఒళ్లు గగుర్పొడిచే ప్రస్థానం

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. అతను సాధించిన రికార్డులు చెప్పుకోవడానికే రోజులు పడుతుంది. ఆధునిక ఫుట్‌బాల్‌లో అతనొక ప్రత్యేకమైన క్రీడాకారుడు. అంతర్జాతీయ వేదికల మీదనే కాకుండా.. క్లబ్ మ్యాచులలో కూడా ఎన్నో అసాధారణ ఘనతలు సాధించి ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా గుర్తింపు సంపాదించుకున్నాడు. రేపు హైదరాబాద్‌కు రాహుల్ గాంధీ.. మెస్సీఫుట్‌బాల్ మ్యాచ్ కోసం నగరానికి! లియోనల్ మెస్సీ పూర్తి పేరు లియోనల్ ఆంద్రస్ మెస్సీ. 24 జూన్ 1987లో అర్జెంటినాలోని జన్మించాడు. తండ్రిపేరు జార్జ్ మెస్సీ, తల్లి మారియా. చిన్నప్పటినుంచే మెస్సీకి క్రీడలపై ఆసక్తి చూపేవాడు. మెస్సీని ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా తీర్చి దిద్దడంలో అతనని అమ్మమ్మ పాత్ర కీలకం. మెస్సీ శిక్షణకు, మ్యాచులకు ఆమె తోడుగా వెళ్లడంతో పాటు, డబ్బులు ఇస్తుండేది. మెస్సీ పదకొండు సంవత్సరాల వయసున్నప్పుడు ఆమె మరణించింది. ఆమె మరణాన్ని జీర్ణించుకోలేకపోయాడు. ఆ తర్వాత చాలా ప్రమాదకరమైన వ్యాధితో మెస్సీ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సకాలంలో చికిత్స దొరక్క చాలా ఇబ్బందులు పడ్డాడు. కుటుంబమంతా శ్రమించి అతని వైద్యానికి డబ్బులు సమకూర్చేది. దాదాపు చావు అంచులోకి వెళ్లిన మెస్సీకి.. బార్సీలోనాకు చెందిన కోచ్ సాయం చేశాడు. బదులుగా బార్సీలోనా జట్టుకు మెస్సీ ఆడాల్సి ఉంటుందని కండిషన్ పెట్టాడు. దీనికి మెస్సీతో పాటు కుటుంబం మొత్తం అంగీకరించింది. మెస్సీ కోలుకున్న తర్వాత కుటుంబం మొత్తం స్పెయిన్‌కు షిఫ్ట్ అయింది. 2003లో 16 ఏళ్ల వయసులో మెస్సీ తన మొదటి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడారు. మెస్సీ ప్రదర్శనకు అవక్కాయిన సెలక్టర్లు.. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆడే అవకాశం కల్పించారు. 17 ఆగస్టు 2007న మెస్సీ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత మెస్సీ ఎప్పుడూ వెనుదిరిగి చూడలేదు.



ఒకదాని తర్వాత ఒకటి సాధించుకుంటూ వెళ్లాడు. రికార్డులు సృష్టించాడు. 2012లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డులోనూ చోటు దక్కించుకుంటున్నాడు. 2022 ఫిఫా ప్రపంచ కప్, ఒలింపిక్ స్వర్ణం, అనేక క్లబ్, వ్యక్తిగత ట్రోఫీలు గెలుచుకున్నాడు. ప్రస్తుతం అతన్ని ఫుట్‌బాల్ రారాజుగా క్రీడా లోకం పిలుచుకుంటోంది. ఇంతటి ఘనమైన చరిత్ర ఉన్న క్రీడాకారుడు హైదరాబాద్‌కు వస్తుండటం, ఇక్కడ ఓ మ్యాచ్ ఆడుతుండటం అందరినీ ఆకట్టుకుంటోంది. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే మెస్సీతో మ్యాచ్ ఆడాలనుకోవడం మెస్సీ గొప్పతనానికి నిదర్శనం. హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానం వేదికగా ఈనెల 13న మ్యాచ్ జరుగనుంది. ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ ను చూసేందుకు ఫుట్ బాల్ అభిమానులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే టికెట్లు అన్నీ అమ్ముడయ్యాయి. మెస్సీ మ్యాచ్ కోసం పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్న వినేశ్ ఫొగాట్



భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ తన రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకుంది. ఒలింపిక్స్‌లో పతకం గెలవాలనే తన కలను నేరవేర్చుకునేందుకు మనసు మార్చుకుంటున్నట్లు ఫొగాట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. కాగా 31 ఏళ్ల వినేశ్ ఫోగాట్ పారిస్ ఒలింపిక్స్‌లో తన అద్భుత ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుంది. పతకం ఖాయమైన వేళ అనుహ్యంగా ఆమెపై వేటు పడింది. 50 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో నిర్దేశించిన బరువు కంటే వినేష్ ఫొగాట్ 100 గ్రాములు అధిక బరువు ఉండటంతో ఆమెపై వేటు వేశారు. దీంతో ఆమె తన ఒలింపిక్ కల నేరవేరకుండానే భారత్‌కు తిరిగిచ్చింది. ఆ తర్వాత ఉమ్మడి రజత పతకం ఇవ్వాలని వినేష్ ఫొగాట్.. కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ (సీఏఎస్)లో అప్పీల్ చేసింది. అయితే సీఏఎస్ వినేష్ ఫొగాట్ అభ్యర్థనను సీఏఎస్ తోసిపుచ్చడంతో ఆమెకు తీవ్ర నిరాశే ఎదురైంది.ఈ క్రమంలో ఆమె రి సోషల్ మీడియా వేదికగా టైర్మెంట్ ప్రకటిస్తూ అందరికి షాకిచ్చింది. ఆ తర్వాత ఫొగాట్ హర్యానా అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ తరపున పోటీచేసి జులనా నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యునిగా ఎంపికైంది. ఇప్పుడు లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్‌లో ఆడేందుకు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది."పారిస్ ఒలింపిక్స్‌తో నా రెజ్లింగ్ జర్నీ ముగిసిందా అని చాలా మంది అడుగుతూనే ఉన్నారు. ఆ ప్రశ్నకు ఇప్పటివరకు నేను సమాధానం చెప్పలేకపోయాను. నేను రెజ్లింగ్ మ్యాట్, ఆ ఒత్తిడి, నా లక్ష్యాల నుంచి కొన్నాళ్లపాటు దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు మళ్లీ బరిలోకి దిగాలని అనుకుంటున్నారు. నేను ఇప్పటికీ ఈ క్రీడను(రెజ్లింగ్) ప్రేమిస్తున్నాను" అని రిటైర్మెంట్ యూటర్న్ ప్రకటనలో ఫొగాట్ పేర్కొంది.ం

# తిలక్ పోరాడినా... తప్పని ఓటమి

## రెండో టి20లో భారత్ పరాజయం

## 51 పరుగులతో దక్షిణాఫ్రికా గెలుపు

## క్వింటన్ డికాక్ 90

## ఆదివారం మూడో టి20 మ్యాచ్





తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్ తర్వాతి పోరులో సునాయాసంగా తలవంచింది. పేలవ బౌలింగ్‌తో 22 అదనపు పరుగులు ఇచ్చి మరీ ప్రత్యర్థి భారీ స్కోరుకు కారణమైన జట్టు బ్యాటింగ్‌లోనూ తేలిపోయింది. బ్యాటింగ్‌లో డికాక్ మెరుపులతో పాటు మంచులో కూడా పట్టు తప్పకుండా వేసిన బౌలింగ్‌తో సఫారీలు పైచేయి సాధించారు. హైదరాబాదీ తిలక్ వర్మ ఒంటరి పోరాటం మినహా ఇతర బ్యాటర్లు విఫలం కావడంతో టీమిండియాకు పరాజయం తప్పలేదు న్యూ చండీగఢ్: భారత్, దక్షిణాఫ్రికా మధ్య టి20 సిరీస్ 1-1తో సమమైంది. గురువారం జరిగిన రెండో టి20లో దక్షిణాఫ్రికా 51 పరుగుల తేడాతో భారత్‌పై గెలిచింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్ (46 బంతుల్లో 90బీ 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) త్రుటిలో సెంచరీ చేజార్చుకోగా... చివర్లో డొనొవాన్ ఫెరీరా (16 బంతుల్లో 30 నాటౌట్‌బీ 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. భారత్ ఏకంగా 22 ఎక్స్‌ట్రాలు ఇవ్వగా, ఇందులో 16 వైడ్‌లు ఉన్నాయి. అనంతరం భారత్ 19.1 ఓవర్లలో 162 పరుగులకే ఆలౌటైంది. తిలక్ వర్మ (34 బంతుల్లో 62బీ 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధ సెంచరీ చేయగా, బార్ట్‌మన్‌కు 4 వికెట్లు దక్కాయి. ఇరు జట్ల మధ్య మూడో టి20 ఆదివారం ధర్మశాలలో జరుగుతుంది. సమష్టి ప్రదర్శన... ఓపెనర్ డికాక్ దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను దూకుడుగా మొదలు పెట్టగా, హెన్‌డ్రిక్స్ (8) విఫలమయ్యాడు.అర్ష్ దీప్ ఓవర్లో 4, 6 కొట్టిన డికాక్ బుమ్రా ఓవర్లో మరో సిక్స్ బాదాడు. పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 53 పరుగులకు చేరింది. మార్క్‌రమ్ (26 బంతుల్లో 29బీ 1 ఫోర్, 2 సిక్స్‌లు) నెమ్మదిగా ఆడగా, జోరు కొనసాగిస్తూ డికాక్ 26 బంతుల్లోనే (4 ఫోర్లు, 4 సిక్స్‌లతో) అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వరుణ్ ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టిన మార్క్‌రమ్ అదే ఓవర్లో వెనుదిరిగాడు. మరోవైపు అర్ధ సెంచరీ తర్వాత డికాక్ తాను ఆడిన తర్వాతి 19 బంతుల్లోనే 43 పరుగులు రాబట్టాడు. అయితే సెంచరీకి చేరువైన దశలో కీపర్ జితేశ్ చురుకుదనం కారణంగా డికాక్ దురదృష్టవశాత్తూ రనౌటయ్యాడు. బ్రెవిస్ (14) ఎక్కువ సేపు నిలవలేకపోయినా... ఫెరీరా, మిల్లర్ (12 బంతుల్లో 20 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 1 సిక్స్) భాగస్వామ్యం జట్టుకు భారీ స్కోరును అందించింది. బుమ్రా వేసిన చివరి ఓవర్లో ఫెరీరా రెండు సిక్సర్లు బాదాడు. తొలి 10 ఓవర్లలో 90 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా తర్వాతి 10 ఓవర్లలో 123 పరుగులు రాబట్టింది. ఓపెనర్లు విఫలం... శుబ్‌మన్ గిల్ (0) తాను ఆడిన తొలి బంతికే వెనుదిరగ్గా, 2 సిక్స్‌లు బాదిన అభిషేక్ శర్మ (17) కూడా ఎక్కువ సేపు నిలవలేదు. సూర్యకుమార్ (5) వైఫల్యాల బాట కొనసాగగా, మూడో స్థానంలో వచ్చిన అక్షర్ పటేల్ (21) పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే ఫోర్, సిక్స్‌తో ఖాతా తెరిచిన తిలక్ ఆ తర్వాత కూడా నాలుగు బంతుల వ్యవధిలో రెండు సిక్స్‌లు బాది ఆధిపత్యం ప్రదర్శించాడు. ఎన్‌గిడి బౌలింగ్‌లో మరో సిక్స్‌తో 27 బంతుల్లో అతని హాఫ్ సెంచరీ పూర్తయింది. అయితే హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 20బీ 1 సిక్స్) ఆశించినంత వేగంగా ఆడలేకపోయాడు. ఆ తర్వాత తిలక్, జితేశ్ శర్మ (17 బంతుల్లో 27బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కలిసి గెలిపించేందుకు పోరాడినా లాభం లేకపోయింది. 14 బంతుల్లో 57 పరుగులు చేయాల్సిన స్థితిలో భారత్ 9 బంతుల వ్యవధిలో 5 పరుగులు మాత్రమే జోడించి చివరి 5 వికెట్లు కోల్పోయింది. సఫారీలు ఒకే ఒక వైడ్ వేయడం విశేషం! స్కోరు వివరాలు దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (రనౌట్) 90బీ హెన్‌డ్రిక్స్ (బి) వరుణ్ 8బీ మార్క్‌రమ్ (సి) అక్షర్ (బి) వరుణ్ 29బీ బ్రెవిస్ (సి) తిలక్ (బి) అక్షర్ 14బీ ఫెరీరా (నాటౌట్) 30బీ మిల్లర్ (నాటౌట్) 20బీ ఎక్స్‌ట్రాలు 22బీ మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 213. వికెట్ల పతనం: 1-38, 2-121, 3-156, 4-160. బౌలింగ్:అర్ష్ దీప్ 4-0-54-0, బుమ్రా 4-0-45-0, వరుణ్ 4-0-29-2, అక్షర్ 3-0-27-1, పాండ్యా 3-0-34-0, దూబె 2-0-18-0. భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 17బీ గిల్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) ఎన్‌గిడి 0బీ అక్షర్ (సి) హెన్‌డ్రిక్స్ (బి) బార్ట్‌మన్ 21బీ సూర్యకుమార్ (సి) డికాక్ (బి) యాన్సెన్ 5బీ తిలక్ (సి) మార్క్‌రమ్ (బి) ఎన్‌గిడి 62బీ పాండ్యా (సి) బ్రెవిస్ (బి) సిపామ్లా 20బీ జితేశ్ (సి) బార్ట్‌మన్ (బి) సిపామ్లా 27బీ దూబె (బి) బార్ట్‌మన్ 1బీఅర్ష్ దీప్ (సి) మిల్లర్ (బి) బార్ట్‌మన్ 4బీ వరుణ్ (సి) మార్క్‌రమ్ (బి) బార్ట్‌మన్ 0బీ బుమ్రా (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 5బీ మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 162. వికెట్ల పతనం: 1-9, 2-19, 3-32, 4-67, 5-118, 6-157, 7-158, 8-162, 9-162, 10-162. బౌలింగ్: ఎన్‌గిడి 3.1-0-26-2, యాన్సెన్ 4-0-25-2, సిపామ్లా 4-0-46-2, ఫెరీరా 1 -0-14-0, బార్ట్‌మన్ 4-0-24-4, లిండే 3-0-23-0.అర్ష్‌దీప్ 13 బంతుల ఓవర్! 6, వైడ్, వైడ్, 0, వైడ్, వైడ్, వైడ్, వైడ్, 1, 2, 1, వైడ్, 1...అర్ష్ దీప్ సింగ్ వేసిన ఒక ఓవర్లో 13 బంతుల వరుస ఇది! దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ వేసినఅర్ష్ దీప్ ఏకంగా 7 వైడ్‌లు వేశాడు. తొలి బంతిని డికాక్ లాంగాఫ్ మీదుగా భారీ సిక్సర్ బాదగా... మిగతా 5 లీగల్ బంతులను కూడా చక్కగా వేసిన అతను 5 పరుగులే ఇచ్చాడు. అయితే మంచు కారణంగా బంతిపై పట్టుతప్పి అతను వేసిన వైడ్‌లు భారత శిబిరంలో అసహనాన్ని పెంచాయి.

# ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ పోటీలకు సింధు



వచ్చే ఏడాది జరిగే ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు స్టార్ ఆటగాళ్లతో భారత్ సిద్ధమైంది. ఫిబ్రవరి 3 నుంచి 8వ తేదీ వరకు జరిగే ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనే భారత పురుషుల, మహిళల జట్లను భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) గురువారం ప్రకటించింది. రెండేళ్లకోసారి జరిగే ఈ పోటీల్లో మహిళల విభాగంలో భారత జట్టు డిఫెండింగ్ చాంపియన్‌కాగా... పురుషుల విభాగంలో టీమిండియా రెండుసార్లు కాంస్య పతకాలు సాధించింది. 'ర్యాంకింగ్, ప్రదర్శన, అనుభవం ఆధారంగా జట్లను ఎంపిక చేశాం. మహిళల జట్టును రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు ముందుండి నడిపిస్తుంది' అని 'బాయ్' ఒక ప్రకటనలో తెలిపింది. పురుషుల జట్టులో భారత నంబర్‌వన్, ప్రపంచ 13వ ర్యాంకర్ లక్ష్య సేన్‌తోపాటు ప్రపంచ మాజీ నంబర్‌వన్ కిడాంబి శ్రీకాంత్, రైజింగ్ స్టార్స్ ఆయుశ్ శెట్టి, హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లి ఉన్నారు. భారత మహిళల బ్యాడ్మింటన్ జట్టు: పీవీ సింధు, ఉన్నతి హుడా, తన్వీ శర్మ, రక్షిత శ్రీ, మాళవిక బన్సోద్, ట్రెసా జాలీ, పుల్లెల గాయత్రి, ప్రియా కొంజెంగ్‌బమ్, శ్రుతి మిశ్రా, తనీషా క్రాస్టో. భారత పురుషుల బ్యాడ్మింటన్ జట్టు: లక్ష్య సేన్, ఆయుశ్ శెట్టి, కిడాంబి శ్రీకాంత్, ప్రణయ్, తరుణ్ మన్నేపల్లి, సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి, పృథ్వీ కృష్ణమూర్తి రాయ్, సాయిప్రతీక్, హరిహరన్.

# ప్రొ హాకీ లీగ్ విజేతలకు ఒలింపిక్ బెర్త్




## 2028 ఒలింపిక్స్ అర్హత ప్రక్రియకు ఐఓసీ ఆమోదం

2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే హాకీ జట్లను ఎంపిక చేసే ప్రక్రియను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ) గురువారం వెల్లడించింది. విశ్వక్రీడల్లో పురుషుల, మహిళల విభాగాల్లో 12 జట్ల చొప్పున పోటీ పడనుండగా... ఆతిథ్య జట్టు హోదాలో అమెరికా నేరుగా పాల్గొననుంది. ఇక మిగిలిన 11 జట్లను ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్, ఐదు కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌ల ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేయనున్నారు. ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ 2025%-26, 2026-%27 సీజన్‌లలో విజేతగా నిలిచిన జట్లు విశ్వక్రీడలకు ఎంపికవుతాయి. ఒకవేళ రెండు సీజన్‌లలో ఒకే జట్టు విజేతగా నిలిస్తే... రెండో సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన జట్టు ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తుంది. కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన జట్లు కూడా విశ్వక్రీడలకు అర్హత పొందుతాయి. ఒకవేళ కాంటినెంటల్ చాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు అప్పటికే ప్రొ లీగ్ ప్రదర్శన ఆధారంగా ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకుంటే... తదుపరి స్థానంలో ఉన్న జట్టుకు ఆ అవకాశం దక్కుతుంది' అని ఎఫ్ఐహెచ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. 2028 ఆరంభంలో ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లను సైతం నిర్వహించనున్నారు. ఇందులో పురుషుల, మహిళల విభాగాల్లో 16 జట్ల చొప్పున పాల్గొననున్నాయి. ఇందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు కూడా



ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకుంటాయి.

# సిటీ టీమ్ అంటే దేశంలోని అన్ని టీమ్‌లకు హడల్!

## ఆటకు మన వద్ద ఏమాత్రం లేని ఆదరణ

## ఇక ముందైనా మార్పు వస్తుందా..?

## ప్రతిభను ప్రోత్సహిస్తూ టోర్నీలో నిర్వహిస్తే సాధ్యమే..



ఫుట్‌బాల్ దిగ్గజం, ఆల్‌టైమ్ గ్రేట్ లయోనల్ మెస్సీ మన భాగ్యనగరానికి వస్తున్నాడు. ఈ ప్రకటన వచ్చిన నాటి నుంచి అతడి రాకపై పలు రకాలుగా చర్చ.. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్జెంటీనా స్టార్ ప్లేయర్ మెస్సీతో ఆడేందుకు సిద్ధమవుతున్నారు. అతడి ఈవెంట్ కోసం భారీ ధరతో టికెట్లున్నా వెనక్కి తగ్గకుండా అతడిని చూసేందుకు అభిమానులు ఎగబడిపోతున్నారు. శనివారం జరిగే ఈ షో కోసం టికెట్లన్నీ అమ్ముడుపోవడంతో ఉప్పల్ స్టేడియం హౌస్‌ఫుల్ కావడం ఖాయం. కానీ మెస్సీ మాయ 3 గంటల్లో ముగిసిపోతుంది. ఆ తర్వాత మన వద్ద అసలైన ఫుట్‌బాల్ ఏమిటో కనిపిస్తుంది. ఒక అసాధారణ ఆటగాడిపై అభిమానం ఉండటం సరే కానీ.. మన వద్ద ఆటకు ఏమాత్రం ఆదరణ ఉందనేది ఆసక్తికరం. మెస్సీ షో కారణంగా ఇక్కడ ముస్ముందు ఏదైనా మార్పు కనిపిస్తుందా అనేది చర్చనీయాంశం. ఎస్ఏ రహీమ్, నయీముద్దీన్, తులసీదాస్ బలరామ్, పీటర్ తంగరాజ్, షాహిద్ వసీమ్, మొహమ్మద్ హబీబ్, షబ్బీర్ అలీ, జుల్ఫికర్ అలీ.. ఒకరా, ఇద్దరా ఎంతో మంది హైదరాబాద్ దిగ్గజాలు భారత ఫుట్‌బాల్‌ను సుదీర్ఘ కాలం నడిపించారు. 1950వ, 1960వ దశకాల్లో భారత జట్టు మొత్తం హైదరాబాద్ ఆటగాళ్లతోనే కనిపించేది. మన సిటీ పోలీస్ టీమ్ అంటే దేశంలోని ఏ జట్టుకైనా హడల్. సంతోష్ ట్రోఫీ, డ్యురాండ్ కప్, రోవర్స్ కప్.. టోర్నీ ఏదైనా విజేత హైదరాబాద్ జట్టు మాత్రమే. ఒలింపిక్స్ క్రీడల్లో భారత అత్యుత్తమ ప్రదర్శనగా నాలుగో స్థానం 1956 మెల్‌బోర్న్ ఒలింపిక్స్‌లో వచ్చింది. ఈ టీమ్‌లో ఎనిమిది మంది హైదరాబాద్ ఆటగాళ్లు ఉండటం విశేషం. మొత్తంగా 1948 నుంచి చూస్తే మన నగరం నుంచి 14 మంది ఒలింపియన్లు, 21 అంతర్జాతీయ ఫుట్‌బాలర్లు, 9 మంది కోచ్‌లు తమ ప్రతిభతో భారత ఫుట్‌బాల్‌పై చెరగని ముద్ర వేశారు. ఇదంతా ఘనమైన గతం. 1980వ దశకంలోకి వచ్చేసరికి ఆటలో ఆ కళ తప్పింది. వేర్వేరు కారణాలతో ఆటగాళ్ల ప్రదర్శన స్థాయి పడిపోతూ వచ్చింది. హైదరాబాద్ పోలీస్ టీమ్ కూడా బలహీనంగా మారిపోవడంతో ఫలితాలు రావడం ఆగిపోయాయి. ఆపై బెంగాల్, కేరళ జట్లు ఆటలో పూర్తిగా ఆధిపత్యం సాధించడం మొదలైంది. వీటికి తోడు గోవాతో పాటు ఈశాన్య రాష్ట్రాలు కూడా బలంగా దూసుకొచ్చాయి. మెలమెల్లగా హైదరాబాద్ ఫుట్‌బాల్ చివరి దశకు వచ్చేసింది. కనీసం ప్రతిభాన్వేషణ లేకపోవడం, టోర్నీల నిర్వహణ జరగకపోవడంతో సహజంగానే ఇక్కడ ఫుట్‌బాల్ మరింతగా దిగజారిపోయింది. 1962లో ఏషియన్ గేమ్స్‌లో ఎస్ఏ రహీమ్ జట్టు ఐఎస్ఎల్‌తో పెరిగిన ఆసక్తి.. దాదాపు రెండు దశాబ్దాల పాటు హైదరాబాద్ నగరంలో ఫుట్‌బాల్ నామ్‌కే వాస్తేగానే నడిచింది. అయితే అదృష్టవశాత్తూ కొత్త తరంలో మళ్లీ ఆటపై కాస్త ఆసక్తి పెరగడంతో పాటు అవకాశాలు రావడం మొదలు పెట్టాయి. ముఖ్యంగా పలు కార్పొరేట్ స్కూల్స్ ఫుట్‌బాల్‌ను ప్రోత్సహిస్తూ ప్రత్యేకంగా టీమ్‌లు తయారు చేసి జాతీయ స్థాయి పోటీల్లో బరిలోకి దించడంతో మళ్లీ హైదరాబాద్ పేరు వినిపించడం మొదలైంది. ప్రతిష్టాత్మక ఐ%-%లీగ్‌లో నగరానికి చెందిన 'శ్రీనిధి' దక్కన్ ఫుట్‌బాల్ క్లబ్ సత్తా చాటుతూ అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్)లో హైదరాబాద్ టీమ్ ఉండటం కూడా ఇక్కడి ఆటకు గుర్తింపు తెచ్చింది. ఈ టీమ్‌లో నేరుగా స్థానిక ఆటగాళ్లు లేకపోయినా హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్(హెచ్ఎఫ్‌సీ) ఇక్కడ అందరిలో ఆసక్తిని పెంచడంలో సఫలమైంది. గచ్చిబౌలి స్టేడియంలో ఐఎస్ఎల్ మ్యాచ్‌లకు వచ్చిన ఆదరణే అందుకు నిదర్శనం. దీంతో పాటు పలు ఫుట్‌బాల్ క్లినిక్‌లు, క్యాంప్‌ల ద్వారా హెచ్ఎఫ్‌సీ యువ ఆటగాళ్లకు మంచి అవకాశాలు కల్పించింది. దురదృష్టవశాత్తూ ఆర్థిక పరమైన కారణాలతో ఐఎస్ఎల్‌కు హెచ్ఎఫ్‌సీ దూరమైనా.. అది ఇక్కడ ఉన్నన్నాళ్లు మంచి ప్రభావం చూపగలిగింది. 1960 రోమ్ ఒలింపిక్స్‌లో భారత జట్టు ప్రైవేట్ క్లబ్‌ల చొరవతో. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే ఫుట్‌బాల్‌పై తన ఆసక్తిని ప్రదర్శిస్తున్నా గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదు. తెలంగాణ జట్టు జూనియర్ స్థాయిలో విజయం సాధించి వచ్చి సీఎంను కలిసిన తర్వాత ఆయన ఆటను అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఎల్బీ స్టేడియంను ఫుట్‌బాల్‌కు కేంద్రంగా మారుస్తామని చెప్పినా.. మైదానం ఎప్పటిలాగే సౌకర్యాల లేమితో కనిపిస్తోంది. జింఖానా మైదానంలో కూడా చాలా పరిమితంగానే ఆడేందుకు అవకాశం లభిస్తోంది. ఏళ్లుగా టోర్నీల నిర్వహణకు ప్రభుత్వం నిధులు ఇవ్వలేదు. ఇలాంటి స్థితిలో 'శ్రీనిధి' యాజమాన్యం ఆటకు అండగా నిలుస్తోంది. అక్కడి మైదానాల్లో ప్రాక్టీస్, టోర్నీల నిర్వహణతో పాటు కుర్రాళ్లకు అవకాశాలు కల్పిస్తూ ఫుట్‌బాల్‌ను ప్రోత్సహిస్తోంది. తెలంగాణ ఫుట్‌బాల్ సంఘం సొంత డబ్బులతోనే ఆటను రక్షించే ప్రయత్నం చేస్తుండటం సానుకూల అంశం. పాతబస్తీలోని చారిత్రాత్మక అబ్బాస్ క్లబ్, బొల్లారం క్లబ్‌లతో పాటు కొన్ని పాత క్లబ్‌లు మాత్రమే ఇంకా ఆటను బతికిస్తున్నాయి. దేశంలో ఎక్కడ టోర్నీ జరిగినా తమ జట్లను పంపి ఆయా క్లబ్‌కు ఫుట్‌బాల్‌తో తమ బంధాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం తలచుకుంటే..

# యువ భారత్ బోణీ అదిరింది.. యూఏఈపై ఏకంగా 234 రన్స్ తేడాతో విజయం

పురుషుల అండర్-19 ఆసియా కప్‌ను యువ భారత్ ఘనంగా మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో యూఏఈను చిత్తు చిత్తుగా ఓడించింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ(171) భారీ శతకంతో కదం తొక్కిన వేళ భారత జట్టు అండర్-19లో అత్యధిక స్కోరు చేయడమే కాకుండా భారీ విజయాన్ని నమోదు చేసింది. దుబాయ్‌లో శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగ 234 పరుగుల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన యువ భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ ఆయుశ్ మాత్రే(4)త్వరగానే అవుటయ్యాడు. కానీ, కొంతకాలంగా రికార్డుల వేట కొనసాగిస్తున్న వైభవ్ సూర్యవంశీ మరోసారి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. యూఏఈ బౌలర్లను ఊచకోతకోస్తూ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 95 బంతుల్లో 171 రన్స్ చేశాడు. అతని తర్వాత ఆరోన్ జార్జ్(69), విహాన్ మల్హోత్రా(69) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో చివరికి భారత్ 50 ఓవర్లలో

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com